# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సంపుటి : 1 సంచిక : 97 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : నరసరావుపేట | శనివారం 13 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 97 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : NARASARAO PETA | SAT 13 DECEMBER 2025 | PRICE : 1/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే



**పెన్ పవర్ డెస్క్:**ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకమైన పలు ప్రాజెక్టుల నిర్మాణ పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పరిశీలించారు. శుక్రవారం ఆయన హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించి, పనుల పురోగతిని గగనతలం నుంచి వీక్షించారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమైన ఈ ప్రాజెక్టులను వేగవంతం చేయాలనే లక్ష్యంతో ఈ పర్యటన సాగింది.విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో నిర్మితమవుతున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, రాయ్‌పూర్-విశాఖ జాతీయ రహదారి, తీరప్రాంత రోడ్లు, పోర్టులు, ఐటీ కంపెనీల నిర్మాణాల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ నుంచే ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా కనెక్టివిటీ ప్రాజెక్టుల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఉత్తరాంధ్ర స్వరూపమే మారిపోతుందని, అభివృద్ధిలో కొత్త శకం ప్రారంభమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పనుల పురోగతిపై అధికారులతో చర్చించి, వారికి పలు సూచనలు చేసినట్లు సమాచారం.

- హెలికాప్టర్ ద్వారా నిర్మాణ పనుల పురోగతి పరిశీలన
- భోగాపురం ఎయిర్‌పోర్ట్, జాతీయ రహదారి పనులపై ఆరా
- విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టులపై అధికారులతో చర్చ

## విశాఖ నగరాలతో కాదు... ప్రపంచంతో పోటీ పడుతోంది

- విశాఖ మధురవాడలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు శంకుస్థాపన
- సుమారు రూ.1,500 కోట్ల పెట్టుబడితో 25 వేల ఉద్యోగాల కల్పన లక్ష్యం
- విశాఖను ఏపీకి ఆర్థిక శక్తి కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న మంత్రి లోకేశ్
- ప్రపంచంతో పోటీ పడేలా విశాఖను అభివృద్ధి చేస్తామని హామీ



**పెన్ పవర్ డెస్క్:**విశాఖపట్నం ఇప్పుడు దేశంలోని ఇతర నగరాలతో కాకుండా ప్రపంచంతో పోటీ పడుతోందని, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు విశాఖను ఒక పవర్‌హౌస్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ విశాఖలో తన శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయడం చారిత్రక మైలురాయి అని ఆయన అభివర్ణించారు. శుక్రవారం నాడు విశాఖ మధురవాడలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్న తీరును, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.

**విశాఖ ఐటీ రంగంలో చారిత్రక ఘట్టం**

ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ సుమారు రూ.1500 కోట్ల పెట్టుబడితో విశాఖలో తన కార్యకలాపాలు ప్రారంభించడం

వివరాలు 2లో..



## మద్రాస్ హైకోర్టులో ఏదో తప్పు జరుగుతోంది

### సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

- విజయ్ పార్టీ కేసు.. మద్రాస్ హైకోర్టు పనితీరుపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- కేసుల విచారణ, లిస్టింగ్ విధానంపై వివరణ ఇవ్వాలని ఆదేశం
- హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదిగా చేర్చి నోటీసులు జారీ

**పెన్ పవర్ డెస్క్:**మద్రాస్ హైకోర్టులో కేసుల లిస్టింగ్, విచారణకు సంబంధించి అనుసరిస్తున్న నిబంధనలపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. "అక్కడ ఏదో తప్పు జరుగుతోంది" అని వ్యాఖ్యానిస్తూ, దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని హైకోర్టును ఆదేశించింది. ఈ కేసులో మద్రాస్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదిగా చేర్చి నోటీసులు జారీ చేసింది.నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీకి సంబంధించిన కరూర్ తొక్కిసలాట కేసు విచారణ సందర్భంగా జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టులోని రెండు వేర్వేరు బెంచ్‌లు పరస్పర విరుద్ధమైన తీర్పులు ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై సీబీఐ

వివరాలు 2లో..

# విశాఖ ఆర్థిక ప్రగతికి మాస్టర్ ప్లాన్...

## వైజాగ్ ఎకానమీ రీజియన్ పై సీఎం చంద్రబాబు సమీక్ష

- 2032 నాటికి 135 బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రోడ్లు, పోర్టులతో పాటు 49 కీలక ప్రాజెక్టులపై సమావేశంలో చర్చ
- సమావేశానికి మంత్రులు, 9 జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు హాజరు






**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. 2032 నాటికి ఈ ప్రాంతాన్ని 125 నుంచి 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇవాళ విశాఖలో వీఈఆర్ మాస్టర్ ప్లాన్‌పై మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో వీఈఆర్ పరిధిలోకి వచ్చే 9 జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వీఈఆర్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రోడ్లు, రైలు మార్గాలు, పోర్టులు, లాజిస్టిక్స్ వంటి కీలక మౌలిక సదుపాయాలకు సంబంధించి మొత్తం 49 ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. వాణిజ్యం, పరిశ్రమలు, మున్సిపల్ పరిపాలన, పర్యాటకం, ఐటీ, వ్యవసాయం, విద్య, వైద్యారోగ్యం, నైపుణ్యాభివృద్ధి, విద్యుత్ వంటి ప్రతి రంగానికి వేర్వేరుగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలని సూచించారు.వీఈఆర్ పరిధిలో ప్రస్తుతం కొనసాగుతున్న, కొత్తగా చేపట్టాల్సిన రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణంపైనా ప్రత్యేకంగా చర్చించారు. మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలు వేగవంతం అవుతాయని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ కీలక సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, పి. నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, డోలా బాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర... 9 జిల్లాల కలెక్టర్లు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మరోసారి ఢిల్లీ పర్యటనకు చంద్రబాబు

- ఈ నెల 18, 19 తేదీల్లో ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ అంశాలపై చర్చించనున్న సీఎం
- కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 18, 19 తేదీల్లో ఆయన హస్తినలో పర్యటించి, రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరపనున్నారు.

వివరాలు 2లో..

## 2027 జనాభా లెక్కలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్...

### అదే సమయంలో కులగణన కూడా!



- 2027 జనాభా లెక్కల నిర్వహణకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- రూ.11,718 కోట్ల బడ్జెట్‌తో రెండు దశల్లో చేపట్టనున్న ప్రక్రియ
- దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో గణన
- జనాభా గణనతో పాటు కులాల వారీగా వివరాల సేకరణకు నిర్ణయం
- ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేందుకు సెల్ఫ్-ఎన్యూమరేషన్ అవకాశం

వివరాలు 2లో..

## మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో విషాదం: లోయలో పడిన యాత్రికుల బస్సు..

# 8 మంది యాత్రికులు దుర్మరణం



- అల్లూరి జిల్లాలో యాత్రికుల బస్సు బోల్తా
- చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో లోయలో పడ్డ బస్సు
- భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఘటన
- కొనసాగుతున్న సహాయక చర్యలు

- బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన ఏపీ ప్రభుత్వం
- అల్లూరి జిల్లా బస్సు ప్రమాద బాధితులకు పరిహారం ప్రకటన
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం
- ప్రమాద స్థలాన్ని, బాధితులను పరామర్శించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- చింతూరు-మారేడుమల్లి ఘాట్ రోడ్డులో 9 మంది మృతి చెందిన ఘటన

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. యాత్రికులతో వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్తూరు జిల్లాకు చెందిన 35 మంది యాత్రికులు, ఇద్దరు డ్రైవర్లతో ఓ ప్రైవేటు బస్సు భద్రాచలంలో దర్శనం ముగించుకుని అన్నవరం బయలుదేరింది. చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డులోని రాజుగారిమెట్ట వద్దకు రాగానే బస్సు అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 37 మంది ఉన్నట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న చింతూరు పోలీసులు, స్థానికులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలిస్తున్నారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో యాత్రికుల బంధువుల స్వస్థలమైన చిత్తూరు జిల్లాలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 12.ఫగుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి నిర్వహించారు. ప్రజల సమస్యలు, వారి అర్జీల స్వీకరణ, సత్వర పరిష్కారం ఇవన్నీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న గ్రీవెన్స్ డేలో భాగమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజల అర్జీలు స్వీకరించి, సంబంధిత శాఖలకు అనుసంధానం చేసి, వారికి తక్షణ ఉపశమనం కలిగించేందుకు అన్ని ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తూ, సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ఫాలో అప్ చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, అభివృద్ధిలో ముందుండేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. వారంలో నాలుగు రోజులు నియోజకవర్గ కార్యాలయం ప్రజల కోసం ఓపెన్‌గా ఉంటుందని, అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ప్రభుత్వ పనితీరు.. పథకాలపై స్వయం సంఘాల మహిళల ప్రచారం..

**ప్రజల్లో నాటుకుపోతుంది : ప్రత్తిపాటి**

**డ్వాక్రా, మెప్మా, ఇతర మహిళా సమాఖ్యలు ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి**

**యడ్లపాడు టీటీడీ కల్యాణ మండపంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించిన మాజీమంత్రి**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 12 :యడ్లపాడు: 18 నెలల కూటమిప్రభుత్వ సుపరిపాలన, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వ సమర్థత, సంక్షేమ పథకాల అమలుపై మహిళా సమాఖ్యల సభ్యులు, ప్రభుత్వ అనుబంధ విభాగాలైన మహిళా విభాగాలు విస్తృత ప్రచారం చేపట్టాలని, ఎప్పుడూ ప్రజల్లో ఉండే మహిళా సభ్యులు ప్రజల్లో అవగాహన పెంచడం వల్ల ప్రభుత్వం తమకోసం ఎంత కష్టపడుతోందో ప్రజలకు అర్థమవుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారుశుక్రవారం సాయంత్రం ఆయన యడ్లపాడు మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని పొదుపు సంఘాల్లోని సభ్యులకు బ్యాంకు లోన్లు, ఉన్నతి, సీఐఎఫ్, పీఎంఈజీపీ, స్వయం సిద్ధ, ఈజీ మార్ట్ లకు సంబంధించిన రుణాలను పంపిణీ చేసి, అంగన్ వాడీ సిబ్బందికి 260 స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. యడ్లపాడు డీఆర్ డీఏ %-% వెలుగు (సెర్ప్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 291 పొదుపు సంఘాల్లోని 1614 మంది సభ్యులకు రూ.23,12,84,000లు చెక్కుల్ని ప్రత్తిపాటి స్వయంగా పంపిణీ చేశారు. అనంతరం ప్రజలు, పొదుపు సమాఖ్యల సిబ్బంది, అంగన్ వాడీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారదేశంలో పొదుపుసంఘాల ఏర్పాటుకు ఆద్యుడు..మహిళల శక్తియుక్తుల్ని సమాజ, రాష్ట్ర పురోగతికి వినియోగించాలన్న ఆలోచన చేసిన నాయకుడు చంద్రబాబునాయుడని, డ్వాక్రా సంఘాల సృష్టితో తెలుగు మహిళల సమర్థతను ప్రపంచానికి చాటిచెప్పాడని ప్రత్తిపాటి తెలిపారు. పొదుపు సమాఖ్యల మహిళలు విడిగా ఎవరికి వారు రుణాలు తీసుకోవాలంటే ఎన్నోసమస్యలుంటాయని, సభ్యులే ఒకరిపై ఒకరు నమ్మకంతో సమిష్టి సంఘంగా ఏర్పడి రుణాలు పొందుతూ.. తిరిగి చెల్లిస్తూ తమ ఆర్థిక స్వాతంత్ర్యా న్ని, పరపతిని, గుర్తింపును కాపాడుకోవాలన్నారు. గతప్రభుత్వం డ్వాక్రా మహిళల పొదుపు సొమ్మును కూడా తమ స్వప్రయోజనాలకు వాడుకొని సంఘాలను నిర్వీర్యం చేసిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం.. అసమర్థత వల్ల డ్వాక్రా, అంగన్ వాడీ వ్యవస్థలు నీరుగారిపోయాయని, స్వయం సహాయక సంఘాల మహిళలు అన్నివిధాల నష్టపోయారన్నారు. తల్లికి వందనం పథకం రాని వారికి ప్రభుత్వం కచ్చితంగా న్యాయం చేస్తుందని పార్టీలకు అతీతంగా ప్రతి తల్లికి చంద్రబాబు ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. దీపం - 2.0 పథకం కింద మహిళలకు లభించే ఆర్థిక ప్రయోజనం అందజేతను కూడా ప్రభుత్వం త్వరలో మార్చనుందన్నారు. ఉచిత బస్సు పథకం మహిళలకు ఎంతగానో నచ్చిందని, ఎన్నికల ముందు జిల్లా వరకే పరిమితమని చెప్పినా కూడా, మహిళల సంతోషం కోసం రాష్ట్రమంతా అమలు చేయడం జరిగిందన్నారు. మహిళలు బయటకొచ్చిన దగ్గరనుంచి ఎక్కడ రూపాయి ఖర్చు లేకుండా తమ పనులు చక్కబెట్టుకునే సువర్ణావకాశాన్ని చంద్రబాబు అందించారన్నారు. సూపర్-6 సహా, ఇతర పథకాలు. ప్రభుత్వ పనితీరు..వివిధ వర్గాలకు అందిస్తున్నరాయితీలు, ప్రోత్సాహకాలపై పొదుపు సంఘాల సభ్యులు ఇంటింటి ప్రచారం చేయాలని, వారు చెప్పే మాటలు ప్రజల్లో నాటుకుపోతాయని ప్రత్తి పాటి తెలిపారు.

గతంలో దోచుకున్నవారిని నమ్మి మరలా మోసపోవద్దు..

గతంలో ఇక్కడినుంచి ప్రాతినిధ్యం వహించిన వారు నియోజకవర్గాన్ని దోచుకొని ప్రజల్ని వదిలేసి, చివరకు తమ గుర్తింపుకోసం గుంటూరు వెళ్లారని, మరలా ఇప్పుడు ప్రజల ముందుకొచ్చి అబద్ధాలు చెబుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. అలాంటి వారిని నమ్మి మరలా మోసపోవద్దని ప్రత్తిపాటి సూచించారు. యడ్లపాడు మండలం కేంద్రం నుంచి చిలకలూరిపేట సహా.. అన్ని ప్రధాన గ్రామాలు, మండల కేంద్రాలకు కూటమిప్రభుత్వం వచ్చాకే రోడ్ల సౌకర్యం ఏర్పాటు చేసిందన్నారు. పొదుపు సంఘాల మహిళలకు అర్థమయ్యేలా స్వయం సహాయక పథకాలపై వారికి అవగాహన కల్పించాలని, అలా చేయడంలో పైస్థాయి సిబ్బంది, అధికారులు విఫలమవుతున్నారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు.అప్పుల చెల్లిస్తూనే. అభివృద్ధి, సంక్షేమ పాలన చంద్రబాబుకు తప్ప మరెవరికీ సాధ్యం కాదు.పనిచేసే ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకుడు ఉండబట్టే ఒకవైపు గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూనే పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, అది చంద్రబాబు తప్ప మరెవరికీ సాధ్యం కాదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. చంద్రబాబు, లోకేశ్ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా తమ ఆలోచనలు అమలుచేస్తున్నారన్నారు. మోదీ సహకారంతోనే ఏపీ ప్రభుత్వం ప్రజలకు పథకాలతో పాటు.. అభివృద్ధిని కూడా సమాంతరంగాకొనసాగిస్తోందన్నారు.ప్రజల అర్జీలను నిర్లక్ష్యం చేస్తే సహించనుకార్యక్రమంలో భాగంగా తొలుత యడ్లపాడు మండల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి.. వారు అందించే సమస్యల విజ్ఞప్తులను అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించాలన్నారు. ఒకసారి నా దృష్టికి వచ్చిన సమస్య పరిష్కారం కాకుంటే, దానికి యంత్రాంగమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ప్రత్తిపాటి హెచ్చరించారు. ప్రతి అర్జీదారుని వివరాలు తమ కార్యాలయం వద్ద ఉంటాయని, వారితో సిబ్బంది సంప్రదించి, సమస్యల పరిష్కార పురోగతిని తెలుసుకుంటారని ప్రత్తిపాటి పేర్కొన్నారుకార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబా, టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, ముద్దన నాగేశ్వరరావు, కందిమళ్ళ రఘురామరావు, పోపూరి రాఘవయ్య, పోపూరి రత్తయ్య, మద్దూరి శ్రీనివాసరెడ్డి, పోపూరి వెంకయ్య, ఆదయ్య, ఏపీ డి రాజా ప్రతాప్, ఎమ్మార్వో విజయశ్రీ, హేమలత, ఏపిఎం నరేంద్ర, జరుగుల అంజేశ్వరరావు, గోనుగుంట్ల సీతారామయ్య, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గణపవరం బైపాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం కేసు ఛేదను ఐదుగురు అరెస్ట్.



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 12 : చిలకలూరిపేట : గణపవరం బైపాస్ వద్ద ఐదుగురు యువకుల ప్రాణాలు బలిగొన్న రోడ్డు ప్రమాదం కేసును పోలీసులు ఛేదించి, దానికితోడు ఘటనకు కారణమైన ఐదుగురిని అరెస్ట్ చేశారు.ఈ సంఘటన గత డిసెంబర్ 4వ తేదీ రాత్రి నాదెండ్ల మండలం గణపవరం గ్రామ పరిధిలోని ఎన్ హెచ్-16 హైవేపై చోటుచేసుకుంది.ఘటన వివరాలు బోయపాలెం ప్రాంతానికి చెందిన ముద్దాయిలు ు మదమంచి వెంకట అనుజ్ఞ నాయుడు అలియాస్ వెంకట్, పుల్లంశెట్టి మహేష్, బెల్లంకొండ గోపి, షేక్ నది బాషా అలియాస్ బాషా, నాలి వెంకటరావు ు కారులో (టీఎస్08 హెచ్ వై3158) ప్రయాణిస్తూ,నగదు దోచుకోవాలనే ఉద్దేశంతో రాత్రి హైవేపై వెళ్తున్నవారిని ఆపాలని ప్రణాళిక రచించారు.ఒంగోలు వైపు వెళ్తున్న మహేంద్ర ట్రాక్టర్ లోడుతో ఉన్న లారీ (ఎంహెచ్40 డి సి0889)ను ఓవర్‌టేక్ చేసి ఆపమని డ్రైవర్‌కు సంకేతం ఇచ్చారు. డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేయగా, వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు (ఏపీ40 ఏ బి0688) లారీని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురు యువకులు ు మేడగం రామ్‌రెడ్డి, మెరుగు వెంకట నాగ శ్రీకాంత్ రెడ్డి అలియాస్ పండు, గౌడవర్తి యశ్వంత్ సాయి అలియాస్ నాని, శివరాత్రి మహేష్ బాబు ు అక్కడికక్కడే మృతి చెందగా,గాయపడిన వంగవల్లు వాసు చికిత్స పొందుతూ మరణించాడు. మరొకరు గాయాలతో బయటపడ్డారు. జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు,నరసరావుపేట డీఎస్పీ ఎం. హనుమంత రావు నేతృత్వంలో చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు బృందం ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. ప్రత్యక్ష ఆధారాలు లేకపోయినా,సాంకేతిక ఆధారాల ఆధారంగా ముద్దాయిలను గుర్తించి,డిసెంబర్ 12న నాదెండ్లలో అరెస్ట్ చేశారు. ముద్దాయిల వాహనం (టీఎస్08 హెచ్ వై 3158) మరియు వారి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు కేసునుచాకచక్యంగా ఛేదించిన డీఎస్పీ ఎం.హనుమంత రావు, సీపీ బృంద సభ్యులు చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు, నాదెండ్ల ఎస్ఐ జి. పుల్లారావు, చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ జి. అనిల్‌కుమార్, ఎడ్లపాడు ఎస్ఐ టి. శివరామకృష్ణలను అభినందించారు

## సమాజ రక్షణకు విద్యార్థుల పాత్ర పోలీసుల అభినందన



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 12: పల్నాడు జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పోలీసులు నిర్వహించిన సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది, పలు విద్యాసంస్థల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ రెండు విభాగాల్లో పోలీసు సిబ్బంది, విద్యార్థుల నుండి వచ్చిన వ్యాసాలను నిపుణుల బృందం పరిశీలించి మొత్తం 06 మందిని విజేతలుగా ఎంపిక చేశారన్నారు. అనంతరం నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవంలో విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలను జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఐపీఎస్ అందజేశారు.

వ్యాసరచన పోటీ విభాగాలు ఎలాగున్నాయి. మహిళలు, చిన్నారులపై లైంగిక వేధింపులను నివారించడంలో విద్యార్థుల పాత్ర, నేటి పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం పాత్రఈ రెండు విభాగాల్లో పోలీసు సిబ్బంది, విద్యార్థులను విడివిడిగా పరిశీలించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారిని ప్రకటించారబహుమతులు పొందిన విద్యార్థులు. చి. నవ్యశ్రీ %-% హోలీ ఫ్యామిలీ పాఠశాల, సత్తెనపల్లి, అ. రవల్లిక %-% శ్రీ తిలక్ మున్సిపల్ పాఠశాల, నరసరావుపేట, జె. వైష్ణవి %-% శ్రీ రాఘవేంద్ర బాలకుటీర్, సత్తెనపలిబహుమతులు పొందిన పోలీసు సిబ్బంది. బి. ఆనంద్ %-% సాయుధ రిజర్వు పోలీస్, బి. సరోజ్ కుమార్ %పోలీసు విభాగం, ఎం. అనిల్ %-% పోలీసు విభాగనగదు బహుమతి వివరాలు ప్రథమ బహుమతి %-% రూ. 5,00 ద్వితీయ బహుమతి %-% రూ. 3,00 తృతీయ బహుమతి %-% రూ. 2,0పోలీసు సిబ్బంది పిల్లల కేటగిరీలో కూడా అదే విధంగా బహుమతులు పంపిణీ చేశారు. ఎస్పీ బి. కృష్ణారావు విజేతలకు అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులు సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకోవాలనిమహిళలు, చిన్నారుల భద్రతలో యువత భాగస్వామ్యం కీలకమనిసాంకేతికత వినియోగంతో నేటి పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతున్నదని తెలిపారభవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటి మరింత ఎదగాలని అయన సూచించారఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులఅదనపు సాయుధ రిజర్వు అధికారి సత్తిరాజు, సాయుధ రిజర్వు ఉపాధికారి మహాత్మాగాంధీ రెడ్డి, సంక్షేమ విభాగం ఇన్‌స్పెక్టర్ ఎల్. గోపీనాథ్ పాల్గొన్నారు

## 16న బాపట్లలో బీజేపీ బస్సు యాత్రకు తరలిరావాలి




పెన్ పవర్, డిసెంబర్ 12, అద్దంకి : ఈనెల 16న జిల్లా కేందమైన బాపట్ల లో తలపెట్టిన అటల్-మోదీ సుపరిపాలన బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ సంతమాగులూరు మండల అధ్యక్షుడు దేవరపల్లి నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నియోజకవర్గం లోని సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం అడ్డరోడ్ వద్ద అశోక్ ఈ-బైక్ షోరూం నందు బీజేపీ ప్రధాన కార్యదర్శి సిరిపురపు వెంకటరెడ్డి అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో అతిథులుగా ఆ పార్టీ అద్దంకి నియోజకవర్గ కన్వీనర్ వేములూరి పోలిశెట్టి, మండల అధికార ప్రతినిధి మక్కెన శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న దివంగత అటల్ బిహారీ వాజపేయి సేవలు అజరామరం అని కొనియాడారు. అలాంటి మహనీయుడి కాంస్య విగ్రహం ఏర్పాటుకు సంకల్పించడం, అందుకు అన్ని వర్గాల ప్రజలు స్వాగతించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 16న బాపట్లలో జరిగే వాజపేయి విగ్రహం ఆవిష్కరణకు అద్దంకి నియోజకవర్గం నుండి,సంతమాగులూరు మండలం నుంచి కూటమి నేతలు, బీజేపీ శ్రేణులు, ప్రజానీకం భారీ ఎత్తున తరలిరావాలని అద్దంకి నియోజకవర్గ కన్వీనర్ వేములూరి పోలిశెట్టి, నరసింహారెడ్డి కోరారు. అనంతరం బస్సు యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

## అరటిలో వచ్చే సిగటోక ఆకుమచ్చ తెగులుకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలి

**- శాస్త్రవేత్త ఉమామహేశ్వరరావు**




పెన్ పవర్, డిసెంబర్ 12, అద్దంకి : అరటి సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు, పూత మరియు గెలలు ఏర్పడే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యనవన శాస్త్రవేత్త ఉమామహేశ్వరరావు అన్నారు. నియోజకవర్గం లోని సంతమాగులూరు మండలం తంగేడుమల్లి గ్రామంలో శుక్రవారం అరటి మరియు మిరప పంటల రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్త ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అరటి సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు, పూత మరియు గెలలు ఏర్పడే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. అలానే అరటిలో వచ్చే సిగటోక ఆకుమచ్చ తెగులుకు సంబంధించిన జాగ్రత్తల గురించి వివరించారు. మిరపలో ప్రస్తుతం ఉన్న పరిస్తితులలో రైతులకు నల్ల తామర పురుగులు, ముడత (జెమిని వైరస్)లకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. జిల్లా ఉద్యాన అధికారి హనుమంత్ నాయక్ మాట్లాడుతూ అరటి రైతులకు ఒక హెక్టారుకు 42,000 రూపాయలు సబ్సిడీ రూపంలో ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్నామని, అలానే గెలలు ఏర్పడ్డాక రైతులకు ఉద్యాన శాఖ తరపున ఫ్రూట్ కవర్స్ అనే స్కీమ్ ద్వారా రైతులు గెలలకు కవర్లు వేసుకుంటే ఒక హెక్టారుకు 25,000 రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జీడి మామిడి ఉద్యాన పరిశోధన సీనియర్ శాస్త్రవేత్త డా. కే. ఉమామహేశ్వర రావు, జిల్లా ఉద్యాన అధికారి ఖలీమ్,ఉద్యాన అధికారి మార్టూరు బి. హనుమంత్ నాయక్, గ్రామ సర్పంచ్ మర్లపాటి రంగనాథ బాబు, గ్రామ వీఆర్వో వాసు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న 13 సెల్‌ఫోన్‌ల రికవరీ: బాధితులకు అందజేసిన: పేట అర్బన్ సీఐ పి. రమేష్



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 12 :చిలకలూరిపేట: పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొత్తం 13 సెల్‌ఫోన్‌లను అర్బన్ సీఐ పి. రమేష్ వారి సిబ్బంది రికవరీ చేసి, వాటిని సంబంధిత బాధితులకు శుక్రవారం నాడు అప్పగించారు.అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ పి. రమేష్ శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో బాధితుల సమక్షంలో రికవరీ చేసిన సెల్‌ఫోన్‌లను వారికి అందించారు. తమ సెల్‌ఫోన్‌లను తిరిగి పొందిన బాధితులు పోలీసుల పనితీరు పట్ల కృతజ్ఞతలు తెలిపారు.సెల్‌ఫోన్‌లు పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తమై పోలీసులకు ఫిర్యాదు చేయాలని, టెక్నాలజీ ఆధారంగా ఇలాంటి కేసులను ఛేదించడంలో తమ బృందం సమర్థవంతంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రమేష్ తెలిపారు.

## పోగొట్టుకున్న 13 సెల్‌ఫోన్‌ల రికవరీ: బాధితులకు అందజేసిన: పేట అర్బన్ సీఐ పి. రమేష్



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 12 :చిలకలూరి పేట: పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొ త్తం 13 సెల్‌ఫోన్‌లను అర్బన్ సీఐ పి. రమేష్ వారి సిబ్బంది రికవరీ చేసి, వాటిని సంబంధిత బాధితులకు శుక్రవారం నాడు అప్ప గించారు.అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ పి. రమేష్ శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో బాధితుల సమక్షంలో రికవరీ చేసిన సెల్‌ఫోన్‌లను వారికి అందించారు. తమ సెల్‌ఫోన్‌లను తిరిగి పొందిన బాధితులు పోలీసుల పనితీరు పట్ల కృతజ్ఞతలు తెలిపారు.సెల్‌ఫోన్‌లు పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తమై పోలీసులకు ఫిర్యాదు చేయాలని, టెక్నాలజీ ఆధారంగా ఇలాంటి కేసులను ఛేదించడంలో తమ బృందం సమర్థవంతంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రమేష్ తెలిపారు.

### రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం

## అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు

**మేయర్ కోవెలమూడి రవీంద్ర...**



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 12.శుక్రవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర పాలక సంస్థలో విలీనం చేయదలచిన 11 గ్రామాలు, ప్రగతి నగర్, యానాది కాలనీలలో ఆక్రమణల క్రమబద్ధీకరణకు నిరభ్యంతరం (యన్.ఓ.సి) ల పై ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, యం.యల్.సి చంద్రగిరి ఏసురత్నం పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగవంతంగా జరుతున్నాయని, ఆ ప్రక్రియలో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు గుంటూరు నగరానికి దగ్గరగా ఉన్న తన నియోజకవర్గంలోని 11 (చల్లావారి పాలెం, చినపలకలూరు ,దాసుపాలెం, గోర్లవారి పాలెం, జొన్నలగడ్డ, లాలుపురం, మల్లవరం, ఓబులు నాయుడు పాలెం, తోకవారిపాలెం, తురక పాలెం, వెంగలాయపాలెం) గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందు టకు నగర పాలక సంస్థలో తీర్మానం చేసి, విలీనం చేయాలని కోరారన్నారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన అత్య వసర సమావేశంలో కార్పొరేటర్లు అభిప్రాయాలను నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్ వారికి పంపుతామని తెలిపారు. ప్రగతి నగర్, యానాది కాలనీలలో ఆక్రమణల క్రమబద్ధీకరణకు నిరభ్యంతరం (యన్.ఓ.సి) లకు ఆమోదం తెలిపడం జరిగింద న్నారు. సదరు సమావేశంలో డిప్యూటీ మేయర్లు వనమా బాల వజ్ర బాబు, షేక్ సజీల, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, సెక్రట రీ బి. శ్రీనివాసరావు, డిప్యూటి కమిషనర్లు సి.హెచ్ శ్రీనివాస్, టి. వెంకట కృష్ణయ్య, సిటీ ప్లానర్ రాంబాబు, యస్.ఈ (ఇంచార్జ్) సుందరరామి రెడ్డి, యం.హెచ్.ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



పెన్ పవర్, డిసెంబర్ 12, అద్దంకి :మోటర్ బైక్ పై వెళ్తున్న యువకుడు లారీ క్రాస్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తూ అదుపు తప్పి కిందపడి దుర్మరణం చెందిన సంఘటన నియోజకవర్గం లోని సంతమాగులూరు మండలం ఏల్చూరు వద్ద నామ్ హైవేపై శుక్రవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నియోజకవర్గం లోని సంతమాగులూరు మండలం ఏల్చూరుగ్రామానికి చెందిన కొండి వెంకట ఆంజనేయులు(19) పల్సర్ ద్విచక్ర వాహనంపై గ్రామంలోకి వస్తున్నాడు. హిందూ శ్మశాన వాటిక దాటిన తరువాత ముందుగా వెళ్తున్న లారీ పక్కగా వస్తుండగా, అదుపుతప్పి కిందపడ్డాడు. ఈక్రమంలో లారీ ముందు టైరు కిందపడి చేయి నుజ్జయింది. తలకు, పొట్టభాగంలో తీవ్ర గాయాలయ్యాయి. ఘటనాస్థలికి దగ్గరగా ఉన్న స్థానికులు పెద్దగా కేకలు వేయడంతో లారీ డ్రైవర్ లారీ ని నిలిపివేశారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు .నామ్ అంబులెన్స్ కు సమాచారం అందించడం తో క్షతగాత్రుడిని వైద్యం కోసం నరసరావుపేట తరలిస్తుండగా మార్గంమధ్యలో వెంకట ఆంజనేయులు మృతి చెందాడని పోలీసులు తెలిపారు. ఏడు నెలల క్రితం మృతుడి తండ్రి వెంకట్రావు అకాల మరణం చెందాడు. అదే కుటుంబంలో కొడుకు చనిపోవడంతో బంధువులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు స్థానిక యస్సై పట్టాభిరామయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### నూతన డీఈవో ని కలిసిన

## ప్రైవేటు విద్యాసంస్థల అధినేతలు



మచిలీపట్నం (పెన్ పవర్) డిసెంబర్ 12:కృష్ణా జిల్లాకు నూతనంగా నియమితులైన విద్యాశాఖ అధికారి శ్రీ యు వి సుబ్బారావు గారిని ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కృష్ణాజిల్లా శాఖ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు వారు నూతన డిఈ ఓ ని శాలువాలతో పూలదండలతో పుష్పగుచ్ఛములతో అభినందనలు తెలియజేశారు. నూతన డిఈఓ యు వి సుబ్బారావు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పి వారందరికీ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100% ఫలితాలు సాధించి కృష్ణా జిల్లా ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొమరగిరి చంద్రశేఖర్, వి .సుందరరామ్ కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షులు ఏ గౌరీ ప్రసాద్ జిల్లా కార్యదర్శి అజ్మతుల్లా ఖాన్ కోశాధికారి ఎస్ పూర్ణ చంద్ర చార్యులు డివిజన్ అధ్యక్షులు కే.వి.జాన్ డివిజన్ కార్యదర్శి కె నాగమోహన్రావు డివిజన్ కోశాధికారి కే ప్రభాకర్ సి.హెచ్.ఎస్.ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రాన్ని దివాళా తీసింది జగన్ రెడ్డే

**కూటమి పాలనలో సంక్షేమం-అభివృద్ధికి అగ్రప్రాధాన్యం**

**- పేర్ని నాని మాటలు విని ప్రజలు నవ్వుకుంటున్నారన్న మంత్రి కొల్లు**



పెన్ పవర్, డిసెంబర్ 12 :రవీంద్రఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా జగన్ రెడ్డి నాశనం చేశాడని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి లాంటి ఆర్థిక నేరస్తుడిని ఆర్థిక వేత్తగా వైసీపీ నేతలు బిల్డప్ ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు వీడియో విడుదల చేస్తూ.. వైసీపీ నేతల వ్యవహార శైలిని తప్పుబట్టారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ప్రజల్ని అప్పుల ఊబిలో నెట్టిన దుర్మార్గ పాలన జగన్ రెడ్డిది అన్నారు. రూ.43 వేల కోట్ల ప్రజల సొమ్ము బొక్కేసిన జగన్ రెడ్డిని, 8000 బస్తాల పేదల బియ్యం బొక్కేసిన పేర్ని నాని కీర్తించడం హాస్యాస్పదం. మద్యం కుంభకోణంలో జగన్ రెడ్డి సహా వైసీపీ నేతల పాత్ర బయటపడుతోంగతంలో ఇసుక అక్రమాలను ప్రశ్నించిన వారిపై, మద్యం అక్రమాలపై నిలదీసిన వారిని నడి రోడ్డుపై చిత్రహింసలు పెట్టారు. చివరికి మాస్కు అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడిగా చిత్రీకరించి చంపేశారు. అమర్నాథ్ గౌడ్ లాంటి అమాయకులను తగులబెట్టేశారు. అలాంటి పాలన మాకొద్దని ప్రజలంతా ఏకమై కూటమికి ఘన విజయం అందించారురాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పడుతున్న శ్రమను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. ఒక్క పెన్షన్ల కోసమే ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు ఖర్చు చేశాం. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం లాంటి సంక్షేమ పథకాలను అమలు చేశాం.మరోవైపు రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో పెటు బడులు ఆకర్షిస్తున్నాం. విశాఖలో నిర్వహించిన పెట్టుబడిదారుల సదస్సులో ఏకంగా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించాం. గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీకి రావడంతో ఏపీలో ఏఐ శకం మొదలైంది. మరిన్ని పెట్టుబడులకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇదంతా చంద్రబాబు నాయుడిపై ఉన్న నమ్మకంతోనే రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తుంటే.. వాటిపై బురద వేయాలని జగన్ రెడ్డి అండ్ కో ప్రయత్ని స్తోంది. ఇండిగో విమానయాన సంస్థ సంక్షోభాన్ని తెలుగుదేశం నాయకులకు ఆపాదించేలా పేర్ని నాని వ్యాఖ్యానించడం సిగ్గుచేటు. పైలట్ల ఫ్లయింగ్ టైమ్ తగ్గించడం అనేది ప్రయాణీకుల భద్రత కోసం తీసుకున్న నిర్ణయం. దాన్ని రాజకీయం చేయడం పేర్ని నాని అజ్ఞానానికి నిదర్శనం. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని నిందలేసినా కూటమి ప్రభుత్వం మరో 15 సంవత్సరాలు కొనసాగడం తథ్యం. రాష్ట్రాన్ని సుస్థిరమైన అభివృద్ధి దిశగా నడిపించడమూ తథ్యమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు

## పేదలకు సాయం చేయటం మానవతా దృక్పదం




పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 12:రిలైబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో 400 మంది రామయ్య వికలాంగుల కాలనీ వారికి నిత్యావసర సరుకుల పంపిణీబాపట్ల : పేదలకు తోచిన సాయం చేయటం ప్రతి ఒక్కరి భాద్యతని, అది మానవతా దృక్పదాన్ని తెలియజేస్తుందని ఎస్ విజయమ్మ. జిల్లా. వైద్య ఆరోగ్య శాఖ అధికారి. బాపట్ల తెలిపారు. గురువారం వెదుళ్లపల్లి బాపట్ల రామయ్య వికలాంగుల కాలనీ రిలైబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో క్రిస్మస్ పర్వదినాలను పురస్కరించుకుని పేదలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొని ఎస్ విజయమ్మ. జిల్లా. వైద్య ఆరోగ్య శాఖ అధికారి. బాపట్ల మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తోటి వారికి, పేదలకు సహాయ సహకారాలను అందిస్తే సమాజంలో పేదరికంను అరికట్టవచ్చని తెలిపారు. హైదరాబాదుకు చెందిన రిలైబుల్ ట్రస్ట్ ట్రస్టీ తుపాకుల రవిసత్యానందం తన ఉదార తను చాటుకుని రామయ్య వికలాంగుల కాలనీలోని దివ్యంగులకు నెలకు సరిపడా బియ్యం బస్తా, కందిపప్పు, నూనె, గోదుమపిండి, కారం, ఇతర నిత్యావసరాలను అందించటం సంతోషకరమని తెలిపారు. ట్రస్ట్ ట్రస్టీ రవి సత్యానందం మాట్లాడుతూ తాముచదువుకుంటున్న రోజులనుంచి పేదలకు సహాయం చేయటం అలవాటని తన తోటి స్నేహితులతో కలిసి అప్పుడప్పుడు ఇటువంటి సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉంటామన్నారు. సమాజంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు తమవంతుగా తోచిన సహాయంను అందిస్తున్నామని తెలిపారు. గతంలో ఇదేవిధంగా హైదరాబాద్, ఏటూరు నాగారం, ఖమ్మం, మల్కాపురం, తదితర ప్రాంతాల్లో సేవాకార్యక్రమాలు, నిత్యావసరాల పంపిణీ, విద్యార్థులకు స్కూల్ కిట్‌లు, తాగునీటికి బావులు తవ్వించటం, వరద బాదితులకు సహాయ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో రామయ్య వికలాంగుల కాలనీకి చెందిన 400 మంది పేదలకు నిత్యావసరాల పంపిణీ చేశారు.

## ప్రతి సమస్యను పరిష్కరిస్తాం



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 12:అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యం24 గంటలు అందుబాటులో క్యాంపు కార్యాలయంసమస్య పరిష్కారానికి కృషి చేయాలినియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలుఅర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ఏలూరిప్రజల ప్రతి సమస్యను పరిష్కరించడమే తమ బాధ్యతని ప్రతి సమస్యను వేగంగా పురస్కరించేందుకు కృషి చేస్తున్నామని, 24 గంటలు తన కార్యాలయం అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఓపికగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, రహదారులు, విద్యుత్, సాగునీరుప్రతి విభాగంలో స్పష్టమైన కార్యాచరణ తాయారు చేస్తున్నామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కారం చూపడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తన కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కారానికి 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకొని చర్యలు తీసుకునే విధంగానే ప్రజా దర్బార్ కొనసాగుతుందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ప్రజలు ఎప్పుడైనా క్యాంపు కార్యాలయంలో అర్జీలు నేరుగా ఇవ్వవచ్చునని, వెంటనే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్

## క్రెడై ప్రాపర్టీ షో-2025 ను సందర్శించి, పలు స్టాల్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 12.గుంటూరు సిద్ధార్థ గార్డెన్స్‌లో క్రెడై ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షో-2025 ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి సందర్శించి, పలు స్టాల్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 65%-%70 స్టాల్స్ పాల్గొనగా, బ్యాంకులు, బిల్డర్లు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు, నిర్మాణ రంగానికి సంబంధించిన విభిన్న ఇండస్ట్రీలు, మౌలిక వసతుల సంస్థలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ....ఆంధ్రప్రదేశ్‌ను "హ్యాపీ %-% వెల్తీ %-% హెల్తీ ఫ్యామిలీ" లక్ష్యంతో ముందుకు తీసుకెళ్లేందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్‌కు అగ్రప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రజలు ఉన్నత స్థాయి జీవన విధానాన్ని అనుభవించాలంటే, ఆ ప్రాంతంలో ఆధునిక మౌలిక వసతులు, మెరుగైన కనెక్టివిటీ, శాశ్వత అభివృద్ధి ఎంతో అవసరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.ఈ అభివృద్ధి ప్రయాణంలో బిల్డర్లు, రియల్ ఎస్టేట్ రంగం, అలాగే సెకండరీ ఇండస్ట్రీల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రాపర్టీ షోలో వివిధ రంగాలకు చెందిన కంపెనీలు తమ సేవలు, ఉత్పత్తులు, ఇన్నోవేటివ్ సొల్యూషన్స్ ని ప్రజలకు మరియు బిల్డర్స్ సమాజానికి పరిచయం చేయడం చాలా మంచి విషయం అని అభినందించారు.అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల్లో భాగంగా గుంటూరుతో పాటు మొత్తం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మార్గంలో దూసుకెళ్తుందని గళ్ళా మాధవి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధి ప్రస్థానంలో ప్రభుత్వం, బిల్డర్స్, ఇండస్ట్రీలు కలిసి పనిచేస్తే అందరికీ "విన్%-%విన్ సిచువేషన్" ఏర్పడుతుందని అన్నారు. ప్రాపర్టీ షోను విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్గనైజర్లకు మరియు స్టాల్స్ ఏర్పాటు చేసిన అన్ని సంస్థలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుభాకాంక్షలు తెలిపారు

# నేషనల్ ఫెన్సింగ్ గేమ్ కు సెలెక్ట్ అయిన విద్యార్థులు



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 12:నెల్లూరు బుచ్చిరెడ్డి పాలెంలోని సెయింట్ మేర్సీ జూనీయర్ కళాశాల నందు 69 వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాల బాలిలక ఫెన్సింగ్ క్రీడా పోటీలు ఈనెల 9, 10, 11 తేదీలలో నిర్వహించగా ఈ క్రీడా పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాల బాల,బాలికల క్రీడాకారులు పాల్గోనటం జరిగింది - ఈ క్రీడా పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి పలువురు క్రీడకారులు పాల్గోనగా వారిలో గుంటూరు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నుండి ఒకరు బాపట్ల ఖేలో ఇండియ ఫెన్సింగ్ సెంటర్ నుంచి ముగ్గరు క్రీడాకారులు గెలుపొందటం జరిగింది. ఈ ఇక్కడ గెలుపొందిన క్రీడాకారులు ఈ డిసెంబర్ 21,22,23,24,25 తేదిలలో మహారాష్ట్రాలో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కాబడినారు.ఈ సందర్భముగా గుంటూరు జిల్లా నుంచి ఎంపిక కాబడిన .చేతనా సాయి, బాపట్ల ఖేలో ఇండియా నుంచి ఎంపిక కాబడిన కె. హారిన్ యువ కాంబ్లే,ఏర్షిత,మేఘశ్రి క్రీడాకారులను ఏపీ పీఈటి అండ్ పిడి గౌరవ అధ్యక్షులు కొండయ్య, గుంటూరు జిల్లా స్కూల్ గేమ్ సెక్రటరీ గోపి, వెనిగండ్ల జిల్లా పరిషత్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్స్ మరిము ఖేల్ ఇండియా. కోచ్ లు కె. సంగీతా బాబు ఆర్. నాగ చిరంజీవి

### కమిషనర్ పులి శ్రీనివాసులు ఆధ్వర్యంలో

## కొత్త మిషిన్లతో గుంటూరు మున్సిపాలిటీ పూర్తి క్లీనప్..




పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 12.:

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పెద్ద రోడ్లు, డివైడర్లు, ఫుట్ పాత్ లను ట్రక్ మౌంటెడ్ లిట్టర్ పికర్ మెషిన్ వేగంగా శుభ్రం చేస్తుందని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం అమరావతి రోడ్ లోని మధురా నగర్ ప్రాంతంలో లిట్టర్ పికర్ మెషిన్ పనితీరును జిఎంసి ఎస్ఈ (సుందర్రామిరెడ్డి)తో కలిసి కమిషనర్ నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ట్రక్ మౌంటెడ్ లిట్టర్ పికర్ మెషిన్ ద్వారా పెద్ద రోడ్లు, డివైడర్లు, ఫుట్‌పాత్‌లలో పడివున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితాలు, ఆకులు, చిన్నచెత్తను 10 మీటర్ల పొడవైన హోస్‌తో శక్తివంతమైన సక్షన్ ద్వారా ఒకేసారి 3000 లీటర్ల (3 టన్నుల) హోపర్‌లో సేకరిస్తుందన్నారు. మాన్యువల్ స్వీపర్ల బదులు కేవలం డ్రైవర్, ఆపరేటర్ ఇద్దరితోనే పని పూర్తవడం వల్ల కార్మికుల శ్రమ బాగా తగ్గుతుందన్నారు. ముఖ్యంగా ఉదయం ట్రాఫిక్ రద్దీ సమయాల్లో వేగంగా శుభ్రం చేయడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రధానంగా బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్ జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాలు, పార్కులు, డ్రైన్ల పక్కన పడిన చెత్త, వర్షాల అనంతరం రోడ్లపై పేరుకుపోయిన ఆకులు, మట్టిని సులువుగా తొలగించవచ్చన్నారు. ఒక ట్రిప్‌లోనే 4-5 సాధారణ ట్రక్ ల పని పూర్తవడం వల్ల సమయం, ఇందనం ఆదా అవుతాయన్నారు. మరో పర్యాయం సదరు మెషిన్ పనితీరుని పరిశీలించి, నగరపాలక సంస్థ మేయర్ నేతృత్వంలోని కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి వాటిని నగరంలో వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### శ్రీ పైడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆప్స్

## వ్యవస్థాపకులు డా. కొల్లూరి చిన్న మంజులత దంపతులు !



పెడన (పెన్ పవర్) డిసెంబర్ 12:పెడన పట్టణ గ్రామ దేవత పైడమ్మ అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. 11 రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది భక్తులు విచ్చేసి శ్రీ పైడమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకుంటారు. పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులుఅఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) మంజులత దంప తులు పైడమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించి అమ్మవారికి పసుపు కుంకుమ గాజులు నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ పెడన పోలీసు వారు ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ జామ్ కాకుండా తగు బందోబస్తు ఏర్పాటు చేయడం అభినందనీయమని డా. కొల్లూరి అన్నారు. భక్తులకు ఏ విధమైన అంటూ వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ అధికారులు మునిసిపల్ కార్మికులతో శానిటేషన్ పనులు ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని డా. కొల్లూరి అన్నారు. శ్రీ పైడమ్మ తల్లి ఉత్సవాలు విజయవంతం అవడానికి ఆలయ కమిటీ వారు అధికారులు సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని డా. కొల్లూరి ప్రశంసించారు

### నరసరావుపేటలో మేరీ కుర్ట్ మెమోరియల్

## సెంటెనరీ టౌన్ బాప్టిస్ట్ చర్చ్ దేవునికి అంకితం



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 12: నరసరావుపేట పట్టణంలోని స్టేషన్ రోడ్డులో నూతనంగా నిర్మించిన మేరీ కుర్ట్ మెమోరియల్ సెంటెనరీ టౌన్ బాప్టిస్ట్ చర్చ్ ను దేవునికి అంకితం చేసే కార్యక్రమాన్ని శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. చర్చ్ ప్రారంభోత్సవానికి స్థానిక ప్రజలు, భక్తులు, సంఘ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై చర్చిని అధికారికంగా దేవునికి అంకితం చేశారు. అనంతరం ఎమ్మెల్యే పలువురు పాస్టర్లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా చర్చి ప్రారంభం కావడంతో స్థానిక క్రైస్తవ సంఘం ఆనందాన్ని వ్యక్తం చేసింది. అనంతరం ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ ఈ ప్రార్థనా మందిరం కేవలం ఇటుకలు, సిమెంటుతో నిర్మించిన భవనం మాత్రమే కాదు, ప్రజలు దేవుని సన్నిధిని అనుభవించే పవిత్ర స్థలం అని చెప్పారు. శాంతి, ప్రేమ, సేవ అనే విలువలను సమాజంలో విస్తరించడంలో చర్చిల పాత్ర ఎంతో గొప్పదని అయన అన్నారు.నరసరావుపేట పట్టణంలో అన్ని మతాల వారికి సమాన గౌరవం, రక్షణ, అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.మరియు చర్చి నిర్మాణాన్ని పూర్తి చేయడంలో శ్రమించిన పాస్టర్లు, సంఘ సభ్యులను అయన అభినందించారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, గీతాలు, ఆధ్యాత్మిక సందేశాలు నిర్వహించారు. ఎమ్మెల్యే చేతులమీదుగా పాస్టర్లకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి కూటమి ప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు. చర్చి నిర్మాణ చరిత్రను, సేవా కార్యక్రమాలను సంఘ పెద్దలు వివరించారు.

# చంద్రబాబు సమర్థత... నాయకత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం

**శ్రేణులు ప్రజల తలలో నాలుకగా వ్యవహరిస్తే పార్టీకి తిరుగుండదు.**

**మూడు పార్టీల ఐక్యత.. పనితీరు.. ప్రజలతో వ్యవహరించే తీరే ఎన్నికల్ని ప్రభావితం చేస్తుంది.**

**టీడీపీ మండల అధ్యక్షులు..పార్టీ ప్రధాన కార్యదర్శుల శిక్షణా శిబిరంలో మాజీమంత్రి ప్రత్తిపాటి**




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 12 :చిలకలూరిపేట: జగన్ మిగిల్చిన అప్పులభారం.. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ ప్రజల సంతోషమే లక్ష్యంగా వారికిచ్చిన హామీల అమల్లో చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచారని, తల్లికి వందనం, స్త్రీశక్తి (ఉచిత బస్సు పథకం), దీపం-2.0 పథకాలతో మహిళల మనసులు చూరగొన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారుశుక్రవారం ఆయన మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మండల అధ్యక్షులు, పార్టీ ప్రధాన కార్యదర్శుల శిక్షణ శిబిరంలో సూపర్-6పై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బృందాలవారీగా 3 గంటలపాటు పార్టీ క్యాడర్ కు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారునిరంతర శ్రామికుడు, వయసును సైతం లెక్కచేయకుండా రాష్ట్ర ప్రగతి కోసం శ్రమిస్తున్న చంద్రబాబు ఆలోచనల్ని, ఆచరణాత్మక విధానాల్ని నిత్యం ప్రజల్లోకి తీసుకెళ్లడం పార్టీ శ్రేణుల నిత్యకృత్యంగా మారాలని ప్రత్తిపాటి సూచించారు. పథకాల అమలుతో పాటు..18 నెలల్లో రాష్ట్రానికి రూ.23లక్షల కోట్ల పెట్టుబడులు రావడం సామాన్య విషయం కాదని, ఈ ఘనతలు చంద్రబాబు విజన్ వల్లే సాధ్యమయ్యాయనే నిజాన్ని ప్రజలు గ్రహించేలా, వారికి అర్థమయ్యేలా గ్రామ, మండలస్థాయి నాయకులు, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు తెలియపరచాలన్నారు. పార్టీ నాయకత్వం తయారు చేసిన క్లస్టర్ వ్యవస్థ.. తమకే కేటాయించిన ప్రతి ఇంటితో నిత్యం సత్సంబంధాలు కలిగి, ప్రతి కుటుంబం లోని వారికి తలలో నాలుకలా వ్యవహరించాలని, అప్పుడు ఏ పరిస్థితుల్లోనైనా, ఏ ఎన్నికల్లోనైనా పార్టీకి తిరుగుండదని ప్రత్తిపాటి సూచించారు. సూపర్ -6లో మిగిలిన ఒకటీ రెండు హామీల్ని కూడా ప్రభుత్వం అతిత్వరలోనే అమలు చేస్తుందని, అమలు కాని వాటిపై దుష్ప్రచారం చేసే వైసీపీ నేతలు, కార్యకర్తల నోళ్లు మూతపడేలా శ్రేణులు 18 నెలల్లో సాధించిన విజయాలు.. ప్రజల సంతృప్తి స్థాయితో సమాధానం చెప్పాలన్నారు. మూడు పార్టీల శ్రేణుల ఐక్యత..పనితీరే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయావకాశాల్ని ప్రభావితం చేస్తుందిసూపర్ -6 పథకాల అమలుతో ప్రజల్లో ఏర్పడిన మంచి అభిప్రాయం.. టీడీపీతో పాటు.. జనసేన, బీజేపీలపై కూడా ప్రజల్లో సానుకూలత పెంచిందన్నారు. చంద్రబాబు అనుభవం, ఆలోచనాతీరు తమకు, రాష్ట్రానికి మేలు చేస్తుందన్న ప్రజల నమ్మకాన్ని సూపర్-6 పథకాలు.. లక్షలకోట్ల పెట్టుబడులు రాక నిజం చేశాయన్నారు. మన నాయకుడి నాయకత్వ పటిమ, యువనేత లోకేశ్ సమర్థతతో పార్టీపై, ప్రభుత్వంపై ప్రజల్లో గట్టి నమ్మకం, విశ్వాసం ఏర్పడ్డాయన్న ప్రత్తిపాటి.. మిత్ర పక్షాలైన జనసేన, బీజేపీ శ్రేణులతో కలిసి ముందుకు సాగడం మనకు, రాష్ట్రానికి ఎంతో కీలకమన్నారు. ప్రజల్లో మన పనితీరు...ప్రవర్తన.. మాటతీరు మనపార్టీ ఓటు బ్యాంకు పెంచడంతో పాటు.. వైసీపీ సానుభూతిపరులు టీడీపీవైపు మొగ్గేలా ఉండాలని, చేపట్టే ప్రతి పని.. ప్రతి ఆలోచనలో ఇదే ప్రధానాంశంగా ఉండేలా పార్టీ శ్రేణులు వ్యవహరించాలన్నారు.

మూడుపార్టీల శ్రేణుల ఐక్యత.. పనితీరును బట్టే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మనకు అందించే విజయావకాశాలను ప్రభావితం చేస్తుందనే నిజాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు

# సమాజ రక్షణకు విద్యార్థుల పాత్ర - పోలీసుల అభినందన


**వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసిన పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఐపీఎస్**

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 12: పల్నాడు జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పోలీసులు నిర్వహించిన సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది, పలు విద్యాసంస్థల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ రెండు విభాగాల్లో పోలీసు సిబ్బంది, విద్యార్థుల నుండి వచ్చిన వ్యాసాలను నిపుణుల బృందం పరిశీలించి మొత్తం 06 మందిని విజేతలుగా ఎంపిక చేశారన్నారు. అనంతరం నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవంలో విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలను జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఐపీఎస్ అందజేశారువ్యాసరచన పోటీ విభాగాలు ఎలాగున్నాయి. మహిళలు, చిన్నారులపై లైంగిక వేధింపులను నివారించడంలో విద్యార్థుల పాత్ర, నేటి పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం పాత్రఈ రెండు విభాగాల్లో పోలీసు సిబ్బంది, విద్యార్థులను విడివిడిగా పరిశీలించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారిని ప్రకటించారుబహుమతులు పొందిన విద్యార్థులు. చి. నవ్యశ్రీ



%-% హొలీ ఫ్యామిలీ పాఠశాల, సత్తెనపల్లి, అ. రవల్లిక %-% శ్రీ తిలక్ మున్సిపల్ పాఠశాల, నరసరావుపేట, జె. వైష్ణవి %-% శ్రీ రాఘవేంద్ర బాలకుటీర్, సత్తెనపల్లి,బహుమతులు పొందిన పోలీసు సిబ్బంది. బి. ఆనంద్ %-% సాయుధ రిజర్వు పోలీస్, బి. సరోజ్ కుమార్ %-% పోలీసు విభాగం, ఎం. అనిల్ %-% పోలీసు విభాగం.నగదు బహుమతి వివరాలు. ప్రథమ బహుమతి - రూ. 5,000 ద్వితీయ బహుమతి %-% రూ. 3,00 తృతీయ బహుమతి - రూ. 2,000పోలీసు సిబ్బంది పిల్లల కేటగిరీలో కూడా అదే విధంగా బహుమతులు పంపిణీ చేశారు. ఎస్పీ బి. కృష్ణారావు విజేతలకు అభినందనలు తెలియజేస్తూ,విద్యార్థులు సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకోవాలని,- మహిళలు, చిన్నారుల భద్రతలో యువత భాగస్వామ్యం కీలకమని,- సాంకేతికత వినియోగంతో నేటి పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతున్నదని తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటి మరింత ఎదగాలని అయన సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులుఅదనపు సాయుధ రిజర్వు అధికారి సత్తిరాజు, సాయుధ రిజర్వు ఉపాధికారి మహాత్మాగాంధీ రెడ్డి, సంక్షేమ విభాగం ఇన్‌స్పెక్టర్ ఎల్. గోపీనాథ్ పాల్గొన్నారు

## 15 న గుడివాడ రెడ్ సన్ ఫౌండేషన్ కార్యాలయంలో జాబ్ మేళా



"మచిలీపట్నం, (పెన్ పవర్) డిసెంబర్ 12:వెనిగండ్ల ఫౌండేషన్, రెడ్సన్ ఫౌండేషన్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు గాను 15.12.2025 సోమవారం ఉదయం 09:00 గంటలకు గుడివాడ ముగ్గు బజార్ సెంటర్, రెడ్సన్ ఫౌండేషన్‌లో "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ కృష్ణా జిల్లా యం. నవీన్ తెలియజేశారుఈ జాబ్ మేళాలో హెట్రో, లూకాస్ టీవీఎస్, వరుణ్ మోటార్స్, వన్ మోర్ గోల్ ప్రైవేట్ లిమిటెడ్, జోయలుక్కాస్ జ్యువెలరీ, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, ఇన్నోవ్ సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలతో పాటు 25కి పైగా కంపెనీలు పాల్గొంటున్నాయని ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ దేవరపల్లి విక్టర్ బాబు , స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి. నరేష్ కుమార్, యంగ్ ప్రొఫెషనల్ వై. జయరాజు , జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సుమలత, అలాగే రెడ్ సన్ ఫౌండేషన్ ఫౌండర్ సిహెచ్. సురేష్ బాబు తెలిపారుఈ కంపెనీలలోని ఉద్యోగాలకు 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులు. ఎంపికైన వారికి వేతనం ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. డిసెంబర్ 15న జరిగే జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి తక్షణ ఎంపికలు చేయనున్నట్లు పేర్కొన్నారుఆసక్తి మరియు అర్హతలు గల అభ్యర్థులు ముందుగా క్రింది లింక్‌లో తప్పనిసరిగా రిజిస్టర్ కావాలి: https://docs.google.com/forms/d/e/1FAIpQLSfl6yzLFDVMQrYNv0ROKgbzOnNV5_cBCvZJaHLc10jSkOtA/viewform?uspRheaderజాబ్‌మేళాకహాజరయ్యేటప్పుడు రెజ్యూమే/బయోడేటా, ఆధార్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్, పాన్, విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు తీసుకు రావాలని సూచించారు

# అర్హులైన పేదలందరికీ త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం.. ఆర్డీవో మధులత



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 12 :యడ్లపాడు : చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని యడ్లపాడు మండలంలోని జగ్గపురం గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ళ స్థలాలు త్వరలోనే ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని నరసరావుపేట ఆర్డిఓ మధులత చెప్పారు. యడ్లపాడు మండలంలో శుక్రవారం పర్యటించారు. ముందుగా రెవిన్యూ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. అనంతరం జగ్గాపురం గ్రామానికి వెళ్లి గతంలో ఎస్సీ కాలనీ వాసుల కోసం ప్రభుత్వం భూసేకరణ చేసిన నివేశన స్థలాలను పరిశీలించారు. స్థలం వివరాలు, పంపిణీ చేసిన వారి జాబితాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు ఆమెను కలిసి సుదీర్ఘకాలంగా ఇళ్ళ స్థలాల కోసం నిరీక్షిస్తున్నామని వివిధ కారణాలతో ప్రభుత్వం వాటిని పంపిణీ చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ భూసేకరణ కింద ప్రభుత్వం నగదు చెల్లించిన భూములను అర్హులైన వారిని గుర్తించి వేగవంతంగా పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అయితే గతంలో జాబితాను పరిశీలిస్తామని అదే విధముగా స్థలాలు లేని వారంతా తాజాగా ఆన్లైన్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఆయా పేర్లను అర్హతను గుర్తించి వీటిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.తదుపరి స్థానికంగా ఉన్న ప్రాథమిక పాఠశాల కొద్ది స్థలంలోనే నిర్మించారని దానిని పునరుద్ధరణ చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు ఆర్డీవో దృష్టికి తెచ్చారు. గ్రామంలో అంగన్వాడి శాశ్వత భవనం కూడా లేదని దాన్ని కూడా నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమెను కోరారు. ప్రజల నుండి తెలుసుకున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. జిల్లాలో నివేశన స్థలాల వివాదాలతో కోర్టులో పెండింగ్ ఉన్న వాటిని కూడా త్వరలోనే కౌంటర్ వేసి ఆయా పెండింగ్ సమస్యలను కూడా పరిష్కరించి పంపిణీ దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండలం పరిధిలో 12 గ్రామ సచివాలయాల ద్వారా 968 నివేసిన స్థలాలు కావాలని అర్జీలు అందాయని వాటిని పరిశీలించగా 204 అర్హులుగా గుర్తించమన్నారు. వీరందరికీ ఆయా గ్రామాల సమీపంలో ప్రభుత్వ భూములను గుర్తించి పంపిణీ చేసే దిశగా చర్యలు తీసుకుంటామని లేకుంటే ప్రైవేటు భూములను సేకరించే విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. టిడిపి నాయకులు ముద్దన నాగేశ్వరావు గ్రామంలోని సమస్యలను ఆర్డిఓ మధులత దృష్టికి తీసుకువచ్చారు. పేదలకు న్యాయం చేయాలని కోరారు. ఆర్డిఓ వెంట యడ్లపాడు తహసిల్దార్ జె విజయ శ్రీ ,ఆర్ ఐ సుబ్బారావు, డిటి అనురాధ, మండల సర్వేయర్ సురేంద్రనాథ్, వీఆర్వోలు తదితరులు ఉన్నారు

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం సుబిక్షం:

**అభివృద్ధి ధ్యేయంగా ముందు అడుగు**



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 12కర్లపాలెం మండలం అభివృద్ధి లో భాగంగా రోడ్ల నిర్మాణం కొరకు 10 కోట్ల రూపాయల నిధులు విడుదల మంజులయ్యాయి అని మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు అన్నారు. స్థానిక టిడిపి పార్టీ ఆఫీసులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కు సహకరించిన కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మా మండలానికి 10 కోట్లు నిధులు తీసుకురావడం చాలా సంతోషదాయకమని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఎక్కడ కూడా ఒక కట్ట మట్టి కూడా పోయలేదని ఆయన అన్నారు. బయట రాష్ట్రాలకు ఉద్యోగం నిమిత్తం వెళ్లి సొంత గ్రామాలకు రావడానికి సరైన బస్సులు లేక రోడ్లు సరిగా లేక నానా అవస్థలు పడ్డారని అన్నారు. గత ప్రభుత్వం కల్తీ మద్యానికి ఇచ్చిన మద్దతు అభివృద్ధి పనులు పై మొక్కువ చూపలేదని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ముందు ఆలోచనతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాబోయే తరాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రం ముందడుగులో ఉండాలని ఆలోచన చేస్తుందన్నారు. మా మండలానికి నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వానికి అలాగే కార్యక్రమం లో జనసేన పార్టీ అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ ఉపాధ్యక్షుడు చిలకల సురేంద్ర ,టీడీపీ సీనియర్ నాయకులు మాడ శ్రీనివాసరావు ,చింతాయపాలెం పి ఏ సి ఎస్ చైర్మన్ మద్దిబోయిన బుల్లయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు వసంత్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు చంద్ర షేకర్ రెడ్డి, పమిడి రవీంద్ర, చిట్టి బాబు , మండల తెలుగు యువత అధ్యక్షుడు బాల శంకర్ రెడ్డి, తిరుమల రెడ్డి ( పి టి ఆర్), ఉపసర్పంచ్ పటాన్, ఎట్రా రేడంక రెడ్డి, చీరాల శ్రీనివాసరెడ్డి , కూటమి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుల సహకారంతో సేవా కాకార్యక్రమాలు:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్12:బాపట్ల:పేదవారికి సహాయం చేసేందుకు ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అనేక మంది పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఫ్రెండ్స్ ఆద ర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి అన్నారు. బెస్తపాలెం కు చెందిన షేక్ మాసు అనారోగ్య కారణంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కుటుంబ పోషణ కోసం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో షాపులో గుమస్తాగా పని చేసే షేక్ మాసు వెన్నుపూస ఇబ్బందితో ఆరోగ్యశ్రీ పథకంపై ఆపరేషన్ చేయించుకున్నారన్నారు. ఎటువంటి ఆర్థిక భారం కావడంతో తమ సభ్యులు బాధితుడికి సహాయం చేయాలని కోరగా పూర్తిస్థాయిలో సమాచారం తెలుసుకొని షేక్ మాసు కు ఆర్థిక సహాయం చేశామన్నారు. ప్రత్యేకంగా తమ సభ్యుడు ఇనపగోళ్ళ రంగారావు మరో రెండు ప్రతి ఒక్క సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి సువర్ణ రాజు, మద్దిబోయిన గోపి, బికె రమేష్,బండి శ్రీనివాసరావు, యలవల శ్రీనివాసరావు, బండ్రెడ్డి అంకమ్మరావు, యర్రంశెట్టి పవన్, పెద్దమళ్ళు శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**అంగన్వాడి టీచర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని**

# ఏఐటీయూ ఆధ్వర్యంలో నరసరావుపేట కలెక్టరేట్

**పల్నాడు జిల్లా డిఆర్ఓకి మెమోరాండం**



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 12: పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిల్లా కన్వీనర్ చారమ్మ పిలుపు మేరకు శుక్రవారం పెద్ద సంఖ్యలో అంగన్వాడి టీచర్లు, సహాయకులూ పాల్గొన్నారు.అంగన్వాడి టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మినీ అంగన్వాడీ ఆయాల జీతాలను పెంచాలని, జీతాలు సకాలంలో చెల్లించాలని, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం తీర్పును అమలు చేయాలని, గుజరాత్ హైకోర్టు తీర్పును ప్రభుత్వం అనుసరించాలన్నారు.ఈ మేరకు ఏఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా అనంతరం, పల్నాడు జిల్లా డిఆర్ఓకి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసారాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య, నాయకులు ఎస్కే చిన్నజాను, సైదా, శీను, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, యు.రాజు తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడి టీచర్లు, ఆయాలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# బాలికల ఆశ్రమ పాఠశాలలో అవగాహన కార్యక్రమం

కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 12:ముసునూరు ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల లో శుక్రవారం ప్రిన్సిపాల్ జి సుజాత అధ్యక్షతన వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఎస్.కె. ఖాదర్ బాష ఆధ్వర్యంలో గుడ్ టచ్ (మంచి స్పర్శ )బ్యాడ్ టచ్ (చెడు స్పర్శ), బాల్య వివాహములు, దుష్ఫలితాల మీద, మరియు దంత సంరక్షణ, తీసుకోవాలిసిన, జాగ్రత్త లు మీద అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిధిఎస్.కె. ఖాదర్ మాట్లాడుతూ బాల్య వివాహం నిషేద చట్టం 2006 ప్రకారం, పురుషులకు 21సం లు స్త్రీ లకు 18సం పూర్తి అయిన పిదప వివాహములు చేయాలి అలా కాకుండ తల్లి దండ్రులు పిల్లలకు తొందరగా వివాహం చేయాలి అనె ఆలోచన మేనరికం లేదా మంచి సంభందం అనె నేపథ్యంలో విద్యార్థినులు మధ్యలో చదువుమాన్పించి బాల్య వివాహములు చేస్తు న్నారు అన్నారు. అందువలన ఎన్నో జబ్బులతో అనారోగ్యంతో పిల్లలు జీవితాల్లో చీకటిని నింపు తున్నారు అని ఇటువంటి ఆలోచన ను తల్లిదండ్రులు విరమించుకొని బిడ్డల ధ్యాస ,ఆశయ, లను చదువు వైపు మల్లించాలి అప్పుడే ప్రయోజకులు అయ్యే అవకాశం ఉందన్నారు. "విద్యతో వస్తుంది వివేకం" "వివేకం తెస్తుంది సౌభాగ్యం" బాలికలు ఇష్ట పడి బాగా చదువు కొని ఉన్నత స్థితి కీ ఎదగాలని అన్ని రంగాల్లో రాణించాలి అన్నారు. బాల్య వివాహములు ఆడపిల్లలకు తీవ్రమైన ప్రమాదం కల్పిస్తున్నాయి. ఒంటరి తనం హింస, దుర్వినియోగం, దోపిడీ అనుభవిస్తారు. బాల్య వివాహాలు మానవహక్కుల ఉల్లంఘన అవుతుంది, పెండ్లి కెందుకు తొందర... చదువుకో ముందర, ముఖ్యంగ విద్యార్థినులు గుడ్ టచ్. బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం,స్వీయ రక్షణ, పిల్లలు వారి శరీరములమీద నియంత్రణ కలిగి ఉండాలి. ఏది మంచి స్పర్శ ఏది చెడు స్పర్శ, తెలుసుకోవాలి అన్నారు. దంత వైద్య నిపుణులు వినయ్ వినోద్ బాబు మాట్లాడుతూ దంత సంరక్షణ మీద విద్యార్థినులు డ్రింక్స్ మాని వేయాలని జింక్ ఫుడ్స్, తీసుకోకూడదని, ఆరు నెలలు కు ఒకసారి దంత వైద్యులును కలసి పరీక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమేన్ ఫోర్స్ అధ్యక్షులు చాకాలకొండ శారద, మీకోసం సేవా సంస్థ అధ్యక్షులు రాయపాటి దిలీప్ కుమార్, రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు %వీఎ%.ప్రసాద్ రావు, టైమ్ టు హెల్ప్%చీ%. రమేష్ పాల్గొన్నారు



## గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్
# లక్ష్యాలు సాధించాలి



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 12.ఫగ్యారెంటెడ్ ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలు సాధించడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారులు ఎం దిలీప్ కుమార్, పివి రత్నం అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండల విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం రూపొందించిన 75 రోజుల కార్యచరణ ప్రణాళికను ప్రతి ఒక్కరూ కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఉదయం రెగ్యులర్ సిలబస్ బోధిస్తూ, మధ్యాహ్నం మాత్రం ఎఫ్ఎల్ఎన్ అమలుకు కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి 75 రోజులు పూర్తి అయిన తర్వాత చదవడం, రాయడం, లెక్కలు చేయడంలో నైపుణ్యం సాధించాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు బోధన అమలకు దినచర్య ఖచ్చితంగా రాయాలన్నారు. బోధన అభ్యసన సామాగ్రి ఉపయోగించి పిల్లలు సులభంగా నేర్చుకునేలా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా గండికోట సుధీర్ కుమార్, కృష్ణారావు, సురేంద్ర, ప్రసాద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాల్లో
## మదర్ థెరిసా విద్యార్థుల ప్రభంజనం



పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు 12,:ఎస్వీ యూనివర్సిటీ గురువారం విడుదల చేసిన డిగ్రీ,4వ సెమిస్టర్ ఫలితాల్లో గంగవరం మండలంలోని మదర్ థెరిసా కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ఇందులో బిసిఎ నందు శ్రావ్య 9.48, కరిష్మా కౌసర్ 9.45, రేషమ్ ఆఫ్రోజ్ 9.37, చేతన్ 9.42, చందన 9.14,మౌనిక 9.12,బికామ్ నందు చందన 9.41,తేజశ్రీ 9.40,రాజేశ్ 9.41, బీబీఏ నందు తస్లీమ్ 9.38,శశికళ 9.24, పూజ 9.23,బిఎస్సీ నందు దివ్య 9.05, నవీన్ 9.02, జి.ఎస్.జి.పి.ఏ సాదించి కళాశాల స్థాయిలో టాపర్లుగా నిలిచారు. మొత్తం సెమిస్టర్లలో 387,డిష్టిన్షన్లు 62 ప్రథమ శ్రేణి నందు ఉత్తీర్ణులైనారని కళాశాల ప్రన్సిపాల్ మధుసూధన రావు తెలిపారు.ఈ విజయానికి కారకులైన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఆధ్యాపకులను కరెస్పాండెంట్ రవీంద్ర బాబు,చైర్మన్ సునీల్ మరియు అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డి అభినందించారు.

## ప్రమాదంలో నియోజకవర్గవాసులు
# మృతిచెందడం చాలా బాధాకరం



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 12,:అల్లూరి జిల్లా, మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో ప్రమాదం చాలా బాధాకరం 9మంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల మృతి పట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ శుక్రవారం విచారం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..అల్లూరి జిల్లా,మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 9మంది మృతి చెందటం శోచనీయం.మృతి చెందిన వారిలో ఇద్దరూ పలమనేరు నియోజకవర్గానికి చెందిన వారవ్వడం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానన్నారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు

## వైసిపి రాష్ట్ర యువ నాయకులు జక్కంపూడి రాజా,
## భూమన అభినయ్ రెడ్డిలను కలిసిన సీతారామపురం వైసిపి యువ నాయకులు...

సీతారామపురం పెన్ పవర్బిడిసెంబర్ 12వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ ఐదు జిల్లాల జోనల్ ఆత్మీయ సమావేశం తిరుపతిలోని డీపీఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జున పిలుపుమేరకు సీతారామపురం మండలానికి చెందిన నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ సంయుక్త కార్యదర్శి పాలగిరి ముద్దుకృష్ణమరాజు ఆధ్వర్యంలో యువత పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం లో యువత పాత్ర ముఖ్యమైనదని ప్రతి ఒక్కరూ పట్టుదలతో వైయస్ జగన్మోహన్ రెడ్డిని 2029లో ముఖ్యమంత్రిగా చేసుకునేలా పనిచేయాలన్నారు. రాబోయే జగనన్న 2.0 ప్రభుత్వంలో యువతకు ప్రాముఖ్యతను కల్పిస్తూ జగనన్న పాలన ఉంటుందని కావున యువత మరింత ఉత్సాహంతో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని రాష్ట్ర నాయకులు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం వైసిపి యువ నాయకులు సరస్వతి నారాయణ రాజు, ఓంకారం పవన్, షేక్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ పై పోరాటానికి తుడా శ్రీకారం
### త్వరలో ప్రజల కోసం అవగాహన స్క్రీనింగ్ కార్యక్రమాలు

తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 13:తిరుపతిలోని తుడా కార్యాలయంలో శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ %డ% అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో తుడా సిబ్బందికి క్యాన్సర్ అవగాహన మరియు ఆరోగ్య పరీక్షల కార్యక్రమం నిర్వహించబడిందిఈ కార్యక్రమంలో పాల్గొన్న తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి , టాటా ట్రస్ట్ అంది స్తున్న సేవలను అభినందిసూతుడా సిబ్బంది సంక్షేమంతో పాటు, ప్రజారోగ్య పరిరక్షణను కూడా తుడా ముఖ్య లక్ష్యంగా తీసుకుంటుంద ఇలాంటి క్యాన్సర్ అవగాహన స్క్రీనింగ్ కార్యక్రమాలను త్వరలో సాధారణ ప్రజలకు కూడా విస్తరించనున్నట్లు తెలిపారుటాటా ట్రస్ట్ క్యాన్సర్ బాధితులకు అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించేం దుకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారక్యాన్సర్ ఆసుపత్రి బృందం నుంచి డా. వెంకయ్య, పి.వి. హేమంత్ కుమార్, రమేష్, వినిత, లిజిత, రెడ్డీ సునిత, అర్చన తుడా సిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారుఈ శిబిరం తుడా సిబ్బందికి ఆరోగ్య జాగ్రత్తలు, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యత పై మంచి అవగాహన కల్పించిందిఈ



కార్యక్రమంలో %హాఎ×జజూ=% డైరెక్టర్ డా. పి. ప్రణీత్ మాట్లాడుతూ, క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, ఆధునిక సాంకేతికతతో ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని వివరించారు. ప్రజారోగ్య పరిరక్షణలో అవగాహన మరియు ముందస్తు పరీక్షలు కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తుడా కార్యదర్శి డా. ఎన్.వి. శ్రీకాంత్ బాబుతో పాటు ఇతర తుడా అధికారులు పాల్గొన్నారు

## జిల్లాలో దారుణ హత్య కేసు ఛేదన



తిరుపతి/పెన్ పవర్ డిసెంబర్ 12:తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో ఇటీవల సంచలనం సృష్టించిన దారుణ హత్య కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ప్రధాన నిందితుడు సన్నిరెడ్డి రమేష్ రెడ్డిని అదుపులోకి తీసుకొని, నేరానికి సంబంధించిన కీలక ఆధారాలు, రెండు బంగారు గాజులు, ఒక బంగారు చైన్, మొబైల్ ఫోన్, నేరానికి ఉపయోగించిన హ్యాండ్ కట్టర్, ప్రయాణం చేసిన మోటార్ సైకిల్, అన్నీ స్వాధీనం చేశారు. ఫిర్యాదు మేరకు 26/27 నవంబర్ రాత్రి చెవిరెడ్డి మహాదేవరెడ్డి దంపతులపై కత్తులతో దాడి జరగగా, జయమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసిన తర్వాత దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, అడిషనల్ ఎస్పీ రవి మనోహరచారి సూచనలతో, శ్రీకాళహస్తి ఎస్డిపిఓ నరసింహమూర్తి పర్యవేక్షణలో, టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి. నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం సేకరించిన ఆధారాలపై నిందితుడిని తంగేళ్లపాలెం వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అప్పుల ఒత్తిడిలో దొంగతనం చేయాలనుకున్న నిందితుడు ముందే పథకం వేసుకుని, హ్యాండ్ కట్టర్, కారం పొడి, ముఖం కట్టుకునే గుడ్డతో ఇంట్లోకి ప్రవేశించి, ప్రతిఘటనలో దంపతులపై దాడి చేసి బంగారు ఆభరణాలు అపహరించుకున్నట్లు విచారణలో ఒప్పుకున్నాడు. నిందితుడిని కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసు ఛేదనలో విశేష కృషి చేసిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి, రూరల్ ఎస్ఐ, బుచ్చినాయుడు కండ్రిగ ఎస్ఐ మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి... ఎస్ ఐ కె. నాగరాజు

పెళ్లకూరు, పెన్ పవర్, డిసెంబర్ 12:తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలం. తిరుపతి జిల్లా ఎస్ పి ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్ ఆదేశాల మేరకు నో హెల్మెట్ నో పెట్రోల్ డిసెంబర్ 15 :12: 2025 నుండి నిబంధనలు అమలు చేయాలని అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని పెళ్ళకూరు ఎస్ ఐ కె.నాగరాజు తెలిపారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో సుమారు 45% మరణాలు ద్విచక్ర వాహనదారులు మితిమీరిన వేగం మరియు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల జరుగుతున్నాయని పెళ్ళకూరు ఎస్ ఐ కె .నాగరాజు తెలిపారు. హెల్మెట్ మన తలకు 70% రక్షణ ఇస్తుందని హెల్మెట్ వాడితే 40% ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని అధ్యయనాలు నిరూపించాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో






తిరుపతి జిల్లా పరిధిలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై రోజు అధునాతన వాహనాలు వేగంగా ప్రయాణిస్తున్నాయి. చిన్న పొరపాటు కూడా కుటుంబాన్ని శాశ్వతంగా ప్రమాదకరంగా మార్చే ప్రమాదం ఉందన్నారు. సెక్షన్ 194( డి) ప్రకారం హెల్మెట్ లేకపోతే 1000 రూపాయలు జరిమానా విధించబడుతుందని ఆయన తెలిపారు. శుక్రవారం ఆయన సిబ్బందితో కలిసి 71 జాతీయ రహదారి పై తాల్వాయపాడు సమీపంలో వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ధరించని ఏ ఒక్కరికి పెట్రోల్ పోయకూడదని ఆదేశించారు. పెట్రోల్ బంకులు వద్ద హెల్మెట్ లేకుంటే పెట్రోల్ లేదు అని సూచించే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు వారి సూచనలు తప్పక పాటించాలని తెలియజేశారు.

## వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలు



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 12.:మున్సిపాలిటీలోని 2 వ వార్డు హరిజనవాడ, అరుంధతి వాడలో నిర్వహించినటువంటి "ప్రశాంతమ్మ ప్రజా పాలన ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి . ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ మన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించామని, ఈ కార్యక్రమంలో ప్రజల యొక్క సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి వార్డుకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారని, తెలియజేశారు... ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి, రోడ్లు, డ్రైనేజీ, ఇళ్ల స్థలాలు, వీధిలైట్లు, పింఛన్ల మంజూరు, అర్జీలను, స్వీకరించడం జరిగిందని,ఆ అర్జీలకు సంబంధించిన విషయాలను ఆయా సంబంధిత అధికారులతో మాట్లాడి ,ఆ సమస్యలను పరిష్కరిస్తామని, ఏవైనా పెద్ద సమస్యలు ఉంటే, ఆ సమస్యలను ఎమ్మెల్యేగా దృష్టికి తీసుకెళ్లి, ఆ సమస్యలను కూడా పరిష్కరించడం జరుగుతుందని, జరుగుతుందని, కాబట్టి ప్రతి వార్డులోని ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్ తెలియజేశారు.... ప్రతి వార్డులోని కౌన్సిలర్లు, నాయకులు, అందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల యొక్క సమస్యలను, పరిష్కరించాలని చైర్పర్సన్ తెలియజేశారు...

# రెండు నెలల్లో ఈట్ స్ట్రీట్ ను అందుబాటులోకి తెస్తాం.
## కమిషనర్ ఎన్.మౌర్య.

తిరుపతి/పెన్ పవర్/ డిసెంబర్ 12:ఈట్ స్ట్రీట్ పనులు అన్ని రెండు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా అచ్యుత దేవరాయ మార్గంలో ఏర్పాటు చేస్తున్న ఈట్ స్ట్రీట్ పనులను శుక్రవారం ఉదయం అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈట్ స్ట్రీట్ ప్లాన్, వాహనాల పార్కింగ్ తదితర వాటిని అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థలు అందుబాటులోకి తెచ్చేందుకు ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సుమారు కోటి రూపాయల భారత ప్రభుత్వ నిధులతో 12 కంటైనర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వాహనాలు పార్క్ చేసుకునేందుకు పార్కింగ్ స్థలం, పిల్లలు ఆడుకునేందుకు ప్లే జోన్, వాటర్ ఫౌంటైన్ ఏర్పాటు చేయాలని అధికారులను



ఆదేశించారు. పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈట్ స్ట్రీట్ లోని షాపులను వేలం (ఆక్షన్) ద్వారా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, డి. ఈ. వెంకట ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## మీకు స్మార్ట్ రేషన్ కార్డు




**ఏలూరు, డిసెంబర్ 12 పెన్ పవర్:** ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రజలకు సులభంగా, పారదర్శకంగా రేషన్ అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అక్రమార్కులకు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఆగస్టు నుంచి వీటిని పంపిణీ చేస్తోంది ఏపీ. ఇప్పటికే చాలా వరకు పంపిణీ చేసింది.గ్రామ, వార్డు సచివాలయాల్లో అధికారులకు అప్పగించే బాధ్యతను ఇచ్చింది. అంతేకాదు వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. ఈ నెల 15వ తేదీ వరకు పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది. అయితే చాలా మంది లబ్ధిదారులు ఇంకా వాటిని తీసుకోలేదు. వేలాది కార్డులు పంపిణీ చేయలేదు. 15వ తేదీ తర్వాత వాటిని కమిషనరేట్‌కు పంపనున్నారు.గడువు దగ్గరకు వచ్చినా.. సరే అర్హులైన కొందరు స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకోలేదు. ఇంకా చాలా కార్డులు పంపిణీ కోసం ఎదురుచూస్తున్నాయి. కొందరికి కార్డులు తీసుకోవాలని సమాచారం ఇస్తున్నా స్పందించడం లేదని అధికారులు చెబుతున్నారు. సచివాలయ సిబ్బంది, డీలర్లు వారికి ఇచ్చేందుకు ప్రయత్నాలు చేసిన కొన్ని ప్రాంతాల్లో కుదరడం లేదు.అయితే ప్రస్తుతం అందుబాటులో లేకుండా ఉన్నవారు స్మార్ట్ రేషన్ కార్డు తీసుకోకపోవడంపై ఆందోళనలో ఉన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గడువు ఈ నెల 15వ తేదీతో ముగుస్తుంది. ఒకవేళ కార్డులు తీసుకోకుంటే రద్దు చేస్తారని చాలా మంది అపోహలో ఉన్నారు. కానీ ప్రభుత్వం ఆ విధంగా చేయదు.సచివాలయాల్లో చిరునామాతోపాటుగా స్మార్ట్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రూ.200 రుసుము చెల్లించాలి. తర్వాత కమిషనరేట్ నుంచి చిరునామాకు రేషన్ కార్డు పంపిస్తారు. ఈ పోస్ యంత్రంలో స్మార్ట్ రేషన్ కార్డులను స్వైప్ చేయగానే.. లబ్ధిదారుల వివరాలు కనెక్ట్ అవుతాయి. బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్, ఐరిస్ స్కాన్ ద్వారా కూడా స్కాన్ చేసి సరకులు అందిస్తారు.

## ట్రాఫిక్ సమస్యలకు చెక్

**తిరుపతి, డిసెంబర్ 12 పెన్ పవర్:** తిరుపతి అభివృద్ధికి తగ్గట్టుగానే ట్రాఫిక్ కూడా భారీగా పెరుగుతోంది. స్థానికంగా విస్తరిస్తున్న నగరం, వివిధ ప్రాంతాల నుంచి స్వామి దర్శనానికి వస్తున్న భక్తుల వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఇబ్బంది పెడుతోంది. అందుకే ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ఔటర్ రింగ్‌రోడ్ నిర్మాణానికి సిద్ధమవుతోంది తుడా. దీనికి సంబంధించిన ప్రక్రియను కూడా ప్రారంభించింది. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ దివాకర్ రెడ్డి అధికారులతో కలిసి తిరుపతిలో పర్యటించారు. ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదించిన ప్రాంతాల్లో తిరిగి సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. తిరుపతి గ్రామీణ, చంద్రగిరి,రామచంద్రాపురం, రేణిగుంట, వడమాలపేట మండలాల్లో ప్రాంతాలను ఆయన చెక్ చేశారు. దాదాపు 90 కిలోమీటర్ల మేర ఈ ఔటర్ రింగ్ రోడ్డును ప్రారంభించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ప్రాంతాల్లో సర్వే కూడా ప్రారంభించారు. 2014లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే వైకుంఠ మాల పేరుతో ఈ ఔటర్ రింగ్‌రోడ్డును ప్రతిపాదించారు. అప్పట్లో ఇది ప్రతిపాదన దశలోనే ఆగిపోయింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ దీనిని పక్కన పెట్టేసింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తిరుపతిపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. నగరం రూపు రేఖలు మార్చేయాలని చూస్తోంది. అందుకే రోడ్ల అభివృద్ధితోపాటు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంది. ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న తిరుపతికి భక్తులతోపాటు పర్యాటకులు భారీగా తరలి వస్తుంటారు. వచ్చిన వాళ్లకు ఇబ్బంది లేకుండా ఉండేలా ట్రాఫిక్‌లో సమయం వృథా కాకుండా ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదన మళ్లీ తెరపైకి తెచ్చింది. ఇది పూర్తి అయితే తిరుపతికి కొత్త కళ వస్తుందని అంటున్నారు. వీలైనంత త్వరగా సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు సిద్ధం చేస్తారు. టెండర్లు పిలవనున్నారు.

## ఒకే చోట రెండు వైన్ షాపులు
# స్థానికుల మండిపాటు

**సికింద్రాబాద్: పెన్ పవర్:** ఒకే చోట రెండు మద్యం దుకాణాలను ఏర్పాటు చేసి తమ రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మహిళలు ధర్నా చేపట్టారు. మద్యం దుకాణాల ముందు నిలబడి ఎక్సైజ్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బేగంపేట్ లో శ్యామ్ లాల్ బిల్డింగ్ సమీపంలో ఏర్పాటు చేసిన దుకాణాలకు వ్యతిరేకంగా శ్యామ్ లాల్ బిల్డింగ్ వెల్ఫేర్ అసోసియేషన్, విజయ్ గణపతి టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ 7కాలనీలకు వెళ్లేందుకు ఉన్న ప్రధాన రహదారి ఇది అని ఈ రహదారి ప్రారంభంలోనే ఇరు వైపులా రెండు మద్యం దుకాణాలను ఏర్పాటు చేసి స్వాగతం పలుకుతున్నట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి కనీసం పార్కింగ్ స్థలం కూడా లేదని ఐనా అనుమతులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. మద్యం దుకాణానికి అనుమతి ఇచ్చిన అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. బస్ స్టాప్ కు వెళ్లాలన్నా, బస్ స్టాప్ నుండి ఇళ్లకు వెళ్లాలన్న మహిళలు, పిల్లలు, పెద్దలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం కోసం శాంతి యుతంగా ఈ కార్యక్రమం చేయడం జరిగిందని, అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని మద్యం దుకాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేకుండా మరింత ఉధృతంగా ఉద్యమాన్ని చెప్పాట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

### పోలీసుల అదుపులో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాధురి
## బర్త్డే పార్టీలో మద్యం బాటిళ్లు స్వాధీనం

**రంగారెడ్డి: పెన్ పవర్:** ఏపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ భార్య మాధురి పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి ఫామ్ హౌస్ లో వైసిపి నాయకులతో పార్టీ నిర్వహించారు. అనుమతి లేకుండా మద్యం సేవించి బర్త్ డే పార్టీ నిర్వహించుకున్నారు.ఈ బర్త్ డే పార్టీలో మద్యం బాటిళ్లు హుక్కా వంటి ఇతరత్రా ఇతర ధర సంబంధించిన మత్తు పదార్థాలు కూడా ఉన్నాయని సమాచారం. పోలీసులు, ఎస్ఓటీ బృందాలు సంయుక్తంగా పార్టీ జరుపుకొంటున్న ఫామ్ హౌస్ పై దాడులు నిర్వహించి.. పార్టీని భగ్నం చేశారు. వారి నుంచి భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు.

## అల్లూరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
## - 15 మంది మృతి...!

**చింతూరు: పెన్ పవర్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో తెల్లవారుజామున విషాదం చోటుచేసుకుంది. చిత్తూరుకు చెందిన ఓ ప్రైవేటు బస్సు ఘాట్ రోడ్డులో అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ భయంకర ప్రమాదంలో సుమారు 15 మంది మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం.చింతూరు నుంచి మారేడుమిల్లి దిశగా ప్రయాణిస్తున్న బస్సు, ఘాట్‌రోడ్డులో వంకర తిరుగులో నియంత్రణ కోల్పోయి లోయకు దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో పూర్తిగా ప్రయాణికులే ఉండటం వల్ల మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.సంఘటనాస్థలిలో రోదనలు, అల్లకల్లోలం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, స్థానికులు కలిసి రక్షణ చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడినవారిని సమీప ఆసుపత్రులకు తరలిస్తున్నారు.భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళ్లే మార్గంలో ఈ ప్రమాదం జరిగింది.

# మళ్లీ మొదటికొచ్చిన వివేకా కేసు

**కడప, డిసెంబర్ 12 పెన్ పవర్:**
వైఎస్ వివేకా హత్య కేసు క్లైమాక్స్‌లో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఒక అడుగు ముందుకు..రెండు అడుగులు వెనక్కు..ఆల్ మోస్ట్ దర్యాప్తు కంప్లీట్..అయినా ఇంకా ఎక్కడో డౌట్ అన్నట్లుగా కొనసాగుతోన్న వివేకా హత్య కేసు వివాదం ఎంతకు కొలిక్కి రావడం లేదు. వివేకా కూతురు సునీత న్యాయపోరాటం చేస్తూనే ఉన్నారు. లేటెస్ట్‌గా ఆమె లేవనెత్తిన పలు అంశాలపై దర్యాప్తునకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే వివేకా హత్య కేసులో నిందితుల ఫోన్ కన్వర్జేషన్ కీలక ఆధారంగా మారింది.ఇప్పటికే వివేకా హత్య కేసు తొలి దర్యాప్తు అధికారి సీఐ శంకరయ్యను ఏపీ సర్కార్ డిస్మిస్ చేసింది. వివేకా హత్య జరిగినప్పుడు పులివెందుల సీఐగా ఉన్న శంకరయ్య.. సాక్ష్యాధారాలు చేరిపివేస్తున్నా చూస్తూ ఊరుకున్నారన్న ఆరోపణలను ఫేస్ చేస్తున్నారు. అయితే ఈ ఎపిసోడ్ ఇలా ఉండగానే లేటెస్ట్‌గా సీబీఐ కోర్టు ఇచ్చిన ఆదేశాలు ఆసక్తికరంగా మారాయి.వివేకా హత్య కేసులో ఇన్ డీటేయిల్డ్ దర్యాప్తు జరగలేదని, పలు అంశాలపై దర్యాప్తు అసంపూర్తిగా ఉందని నిందితులు చెప్తున్న విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని సీబీఐ కోర్టును కోరారు సునీతారెడ్డి. వివేకా హత్య కేసులో మిగతా దర్యాప్తు కంటిన్యూ చేయాలంటూ సునీత వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన సీబీఐ కోర్టు..కీలక ఆదేశాలు ఇచ్చింది.వివేకా హత్య కేసులో కొన్ని అంశాలపై రీఇన్వెస్టిగేషన్‌కు సీబీఐ కోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు డైరెక్షన్‌లో కేసును మళ్లీ విచారించాలని వివేకా కూతురు సునీత సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు..కొన్ని అంశాలపై మాత్రం ఇన్వెస్టిగేషన్‌కు అనుమతులు ఇచ్చింది. %జూ%2 సునీల్ యాదవ్ బ్రదర్ కిరణ్, వైఎస్ భాస్కర్ రెడ్డి సోదరుడి కుమారుడు అర్జున్ రెడ్డి ఫోన్ సంభాషణపై దర్యాప్తు చేయాలని కోర్టు ఆదేశించింది. నెల రోజుల్లోపు దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించింది.సీబీఐ కోర్టు ఉత్తర్వులు ప్రకారం వివేకా హత్య కేసులో మళ్లీ పాక్షిక దర్యాప్తు జరగనుంది. ఆ ఇద్దరి ఫోన్ కన్వర్జేషన్‌పై దర్యాప్తునకు సీబీఐ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఈ కేసులో సునీత వ్యక్తం చేసిన అన్ని సందేశాలపై కోర్టు విచారణకు



అనుమతించలేదు. అంతేకాకుండా పాక్షిక దర్యాప్తును నెలరోజుల్లో పూర్తి చేయాలని కూడా కోర్టు చెప్పడం ఉత్కంఠ రేపుతోంది.అయితే సునీత వ్యక్తం చేస్తున్న డౌట్స్‌పై కోర్టు విచారణకు ఆదేశించకపోవడం..నిందితులకు కాస్త రిలీఫేనన్న చర్చ జరుగుతోంది. హత్య జరిగిన రోజు కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఫోన్ నుంచి వైసీపీ పెద్దలకు ముందే సమాచారం ఇచ్చి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు సునీత. ఈ విషయంపై దర్యాప్తు జరపలేదని సునీత కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రిటైర్డ్ ఐఏఎస్ అజేయ్ కల్లం తన వాంగ్మూలంలో ఉదయం 5 గంటలకు హైదరాబాద్ లోటస్ పాండ్‌లో తాము జగన్‌తో సమావేశంలో ఉండగా, భారతి నుంచి జగన్‌కు పిలుపు వచ్చిందని, ఆ తర్వాత జగన్ తమతో వివేకా మరణంపై చెప్పారని అజేయ్ కల్లాం వాంగ్మూలమిచ్చారని గుర్తు చేశారు సునీత.అయితే భారతికి ఎలా సమాచారం వచ్చింది.? ఎవరి నుంచి వచ్చిందన్న అంశంపై సీబీఐ దర్యాప్తు చేయలేదని, ఆ అంశాలపై దర్యాప్తు చేయాలని సునీత కోరారు. కేసు విచారణను సీబీఐ సగంలోనే వదిలేసిందని, నిందితులు పొంతన లేని వాంగ్మూలాలు ఇవ్వడంపైనా సీబీఐ దృష్టిపెట్టలేదని సునీత అభ్యంతరం వ్యక్తం చేశారు.అయితే కోర్టు మాత్రం సునీత లేవనెత్తిన అన్ని అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా, కేవలం అర్జున్ రెడ్డి, కిరణ్ యాదవ్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణలపైనే దర్యాప్తునుకు ఆదేశించింది. హత్య జరిగిన రోజు తెల్లవారుజామున 1.42 గంటల సమయంలో కిరణ్ యాదవ్ నుంచి అర్జున్ రెడ్డికి..వివేకా సర్ చనిపోయాడనే మెసేజ్ వెళ్లిందని సీబీఐ గుర్తించింది. కానీ, ఆ మెసేజ్‌పై దర్యాప్తు చేయలేదని సునీత కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు కోర్టు తీర్పుతో ఈ విషయంపైనే దర్యాప్తు కొనసాగనుంది.

# లిక్కర్ కేసు... జయచంద్రారెడ్డి అరెస్ట్

**విజయవాడ, డిసెంబర్ 12 పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన అన్నమయ్య జిల్లా ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఎట్టకేలకు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ భారీ కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలుగుదేశం పార్టీ బహిష్కృత నేత దాసరపల్లి జయచంద్రారెడ్డిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొంతకాలంగా పరారీలో ఉన్న ఆయన్ను బెంగళూరులో అదుపులోకి తీసుకుని, విచారణ నిమిత్తం రాష్ట్రానికి తరలిస్తున్నారు. ఈ అరెస్టుతో కేసు విచారణ తుది దశకు చేరుకుందని భావిస్తున్నారు.ములకలచెరువు కేంద్రంగా సాగిన ఈ నకిలీ మద్యం దందా కేవలం ఒక చిన్న తరహా నేరం కాదు. ఇది ఒక వ్యవస్థీకృత నేరంగా ఎక్సైజ్ శాఖ గుర్తించింది. ప్రముఖ బ్రాండ్ల పేరుతో నకిలీ మద్యాన్ని తయారు చేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే భారీ నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. ఈ దందా వెనుక ప్రధాన సూత్రధారిగా ఉన్న అద్దేపల్లి జనార్దన్ రావుకు, జయచంద్రారెడ్డికి మధ్య ఉన్న చీకటి ఒప్పందాలే ఈ సామ్రాజ్యం విస్తరించడానికి కారణమని దర్యాప్తులో తేలింది.పోలీసుల రిమాండ్ రిపోర్ట్, ప్రాథమిక విచారణ ప్రకారం జయచంద్రారెడ్డి పాత్ర ఈ కేసులో చాలా కీలకం. నకిలీ మద్యం తయారీకి అవసరమైన భారీ పెట్టుబడిని, మౌలిక వసతులను సమకూర్చడంలో జయచంద్రారెడ్డి ప్రధాన పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తనకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించి, అధికారుల కళ్లు గప్పి ఈ దందాను నిరాటంకంగా సాగించడంలో అద్దేపల్లి జనార్దన్ రావుకు అండదండలు అందించారని పోలీసులు పేర్కొన్నారు. కేవలం పెట్టుబడికే పరిమితం కాకుండా, మద్యం తయారీ, రవాణా వ్యవహారాలన్నీ జయచంద్రారెడ్డి కనుసన్నల్లోనే సాగినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది.జయచంద్రారెడ్డి అరెస్ట్ రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చిన వెంటనే తెలుగుదేశం పార్టీ ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించింది. తద్వారా అవినీతి, అక్రమాల విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని పార్టీ అధిష్టానం స్పష్టమైన సంకేతాలిచ్చింది. వాస్తవానికి ఎన్నికల ముందే జయచంద్రా రెడ్డి వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. టీడీపీ తరపున తంబళ్లపల్లె నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి, నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపుతోంది. సొంత పార్టీకి చెందిన వారైనప్పటికీ, తప్పు చేస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పడానికి ఈ అరెస్ట్ ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ఈ కేసులో ఇప్పటివరకు 31 మందిని అరెస్ట్ చేయగా, జయచంద్రారెడ్డి అరెస్టుతో ఆ సంఖ్య 32కి చేరింది. ఆయన్ను మదనపల్లె ఎక్సైజ్ కార్యాలయానికి తరలించి లోతుగా విచారించనున్నారు.ములకలచెరువు ఘటన కేవలం ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా, రాష్ట్రంలోని ఎక్సైజ్ వ్యవస్థలోని లోసుగులను, రాజకీయ నాయకుల అండతో చెలరేగిపోయే మాఫియా తీరును బయటపెట్టింది. జయచంద్రారెడ్డి అరెస్ట్ ఈ కేసులో న్యాయం జరగడానికి, భవిష్యత్తులో ఇటువంటి ప్రాణాంతక దందాలు పుట్టకుండా అడ్డుకట్ట వేయడానికి ఒక కీలక ముందడుగు. ఇప్పుడు అందరి దృష్టి మదనపల్లెలో జరగబోయే విచారణపైనే ఉంది.

# చంద్రబాబు తర్వాతే లోకేష్, పవన్

**విజయవాడ, డిసెంబర్ 12, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపాలనలో ప్రతి నిర్ణయం గణాంకాలకు ఆధారపడిందనే విషయం అధికార యంత్రాంగం మాత్రమే కాదు, ప్రజలకూ తెలిసిందే. మాటలు కాకుండా వాస్తవాలు, డేటా ఆధారిత వివరాలు ప్రజల ముందు ఉంచడం ఆయన ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పద్ధతి. ఇదే విధానంతో ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో కూడా సీఎం చంద్రబాబు వివిధ శాఖల ఫైల్ క్లియరెన్స్ వివరాలను బహిర్గతం చేశారు. ఎవరు ఎంత వేగంగా ప్రజాసంబంధ ఫైళ్లను పూర్తి చేశారో అంకెలతో వివరించడంతో అధికారులు, మంత్రులు అందరూ మరింత అప్రమత్తమయ్యారు.మంత్రుల పనితీరును పరిశీలిస్తూ విడుదల చేసిన ఈ సమాచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరో స్థానంలో ఉండడం ప్రత్యేకంగా కనిపించింది. ఆయన తరువాత స్థానాల్లో నారా లోకేష్ తొమ్మిదవ స్థానంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పదకొండవ స్థానంలో ఉన్నారు. అయితే ఈ ముగ్గురికంటే ముందుగా ఐదుగురు మంత్రులు ఫైళ్ల పరిశీలనలో వేగం ప్రదర్శించడం గమనించదగిన విషయం. మొదటి స్థానాన్ని డోలా బాల వీరాంజనేయ స్వామి దక్కించుకున్నారు. ప్రజల నుండి వచ్చిన ఫైళ్లను ఆయన సగటుగా రెండు



రోజులు 41 నిమిషాల్లో పరిష్కరించడం ఈ ర్యాంక్‌కు ప్రధాన కారణం. మొత్తం 651 ఫైళ్లను క్లియర్ చేసి ముందంజలో నిలిచారు.ఆ తరువాత స్థానాల్లో నిమ్మల రామానాయుడు, ఎన్.ఎస్.డి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, పొంగూరు నారాయణ ఉన్నారు. అదే సమయంలో ఫైల్ క్లియరెన్స్ లో ఆలస్యంగా ఉన్న చివరి ఐదు స్థానాలను కొలుసు పార్థసారథి నాదెండ్ల మనోహర్ , పయ్యావుల కేశవ్ , కొల్లు రవీంద్ర, మడింపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆక్రమించారు .సమీక్షలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సేవలను పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా అందించేలా వ్యవస్థ సిద్ధం అవుతుందని చెప్పారు. కొంతమంది శాఖలు ఇప్పటికీ భౌతిక విధానంలో సేవలు అందిస్తున్నాయని, వెంటనే డిజిటల్ పద్ధతులకు మారాలని సూచించారు. ప్రజలకు అవసరమైన ఏ సేవకైనా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా “మనమిత్రా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి తెస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఈ సేవల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలనీ కూడా ఆదేశించారు.డేటాను ఆధారంగా చేసుకుని పాలన సాగిస్తున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, వేగవంతమైన ఫైల్ క్లియరెన్స్‌తో పారదర్శకతకు మరొక మెట్టు వేసినట్లు అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## విజయ్ హజారే ట్రోఫీ ఢిల్లీ స్క్వాడ్‌లో కోహ్లీ, పంత్..
# విరాట్ ఎన్ని మ్యాచ్‌లు ఆడతాడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ దేశవాళీ డొమెస్టిక్ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ ఆడేందుకు సిద్ధమయ్యారు. విశేషం ఏంటంటే పంత్, కోహ్లీ ఒకే జట్టులో కనిపించనున్నారు. డిసెంబర్ 24 నుంచి ప్రారంభం కానున్న విజయ్ హజారే ట్రోఫీలో విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ ఢిల్లీ తరపున ఆడతారని ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ గురువారం (డిసెంబర్ 11) కన్ఫర్మ్ చేసింది. ఢిల్లీ ప్రాబబుల్స్ లో వీరిద్దరినీ ఎంపిక చేసి ఫ్యాన్స్ కు ఫుల్ కిక్ ఇచ్చింది. 15 ఏళ్ళ తర్వాత కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీ ఆడడం ఇదే తొలిసారి అవుతుంది. మరోవైపు 2019 తర్వాత పంత్ ఈ టోర్నీలో కనిపించనున్నాడు. "రాబోయే విజయ్ హజారే ట్రోఫీ (దేశీయ సీజన్ 2025%-%26) కోసం ఢిల్లీ సీనియర్ మెన్స్ జట్టుకు ఎంపికైన ఆటగాళ్ల జాబితాను సెలెక్టర్లు ఖరారు చేశారు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ జట్టుకు ఎంపికైన ఆటగాళ్లు కూడా ఈ జాబితాలో ఉన్నారు. విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ విజయ్ హజారే ట్రోఫీ కోసం జట్టులో చేరనున్నారు". అని ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధికారికంగా ప్రకటించింది. కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో రెండు మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉన్నట్టు సమాచారం. పంత్ మాత్రం టోర్నీ మొత్తానికి అందుబాటులో ఉండనున్నాడు. జనవరిలో న్యూజిలాండ్ తో టీమిండియా మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ ఏడాది వన్డేల్లో కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. 13 మ్యాచ్‌ల్లో 651 పరుగులు చేశాడు. కోహ్లీ ఖాతాలో మూడు సెంచరీలు, నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

కోహ్లీ చివరిసారిగా 2010 ఫిబ్రవరిలో సర్వీసెస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ తరుపున ఆడాడు. టెస్ట్, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన భారత దిగ్గజ క్రికెటర్ కోహ్లీ కేవలం వన్డేలు మాత్రమే ఆడుతోన్న విషయం తెలిసిందే. ఫిట్ నెస్, మ్యాచ్ ప్రాక్టీస్ కోసం దేశవాళీ క్రికెట్ ఆడాలని కోహ్లీని బీసీసీఐ కోరింది. బీసీసీఐ సూచన మేరకు రోహిత్ శర్మ ఇప్పటికే ముంబై తరుపున విజయ్ హజారే ట్రోఫీ ఆడేందుకు సిద్ధమయ్యాడు. విజయ్ హజారే ట్రోఫీలో కోహ్లీ బరిలోకి దిగుతుండటంతో ఢిల్లీ మ్యాచులకు భారీగా క్రేజ్ ఏర్పడనుంది.

# సూర్యవంశీ సునామీ ఇన్నింగ్స్.. అండర్-19 ఆసియా కప్‌లో టీమిండియా హైయెస్ట్ స్కోర్



**హైదరాబాద్ పెన్ పవర్:** అండర్-19 ఆసియా కప్ తొలి మ్యాచ్ లోనే టీమిండియా చెలరేగి ఆడుతోంది. టోర్నీ ప్రారంభ మ్యాచ్ లోనే ఏకంగా వరల్డ్ రికార్డ్ నెలకొల్పింది. శుక్రవారం (డిసెంబర్ 12) దుబాయ్ వేదికగా యూఏఈపై మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడింది. వైభవ్ సూర్యవంశీ 95 బంతుల్లో 14 సిక్సులు, 9 ఫోర్లతో 171 పరుగులు చేసి తుఫాన్ ఇన్నింగ్స్ ఆడడంతో భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 433 పరుగులు చేసింది. సూర్యవంశీ 171 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఆరోన్ జార్జ్, విహాన్ మల్హోత్రా హాఫ్ సెంచరీలతో జట్టు భారీ స్కోర్ చేయడంలో తమ వంతు పాత్ర పోషించారు. అండర్-19 ఆసియా కప్ లో టీమిండియా 433 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన జట్టుగా చరిత్ర సృష్టించింది. ఈ మ్యాచ్ ముందు వరకు ఈ రికార్డ్ బంగ్లాదేశ్ ఖాతాలో ఉంది. 2012లో బంగ్లాదేశ్ అండర్-19 జట్టు ఖాతర్ పై 7 వికెట్ల నష్టానికి 363 పరుగు చేసింది. 13 ఏళ్ళ తర్వాత ఈ రికార్డును టీమిండియా బద్దలు కొట్టింది. ఓవరాల్ గా చూసుకుంటే అండర్-19 వరల్డ్ కప్ లో ఆస్ట్రేలియా 480 పరుగులతో టాప్ లో ఉంది. 2002 లో కెన్యపై ఆస్ట్రేలియా ఈ ఘనత సాధించింది. 14 ఏళ్ల చిచ్చర పిడుగు.. వైభవ్ సూర్యవంశీ యూఏఈ బౌలర్లపై తాండవం ఆడాడు. 56 బంతుల్లో 9 సిక్సులు, 5 ఫోర్లతో సెంచరీ చేసి.. విధ్వంసకర బ్యాటింగ్?తో విరుచుకుపడ్డాడు. సెంచరీ చేశాక మరింత దూకుడుగా ఆడాడు. ఓవరాల్ గా 95 బంతుల్లో 14 సిక్సులు, 9 ఫోర్లతో 171 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ డబుల్ సెంచరీకి 29 పరుగుల దూరంలో ఔటయ్యాడు. సూర్యవంశీ ఔట్ కావడంతో యూఏఈ బౌలర్లు హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా ఆరంభంలోనే ఆయుష్ మాత్రే (4) వికెట్ కోల్పోయింది. ఈ దశలో ఆరోన్ జార్జ్ తో కలిసి సూర్య 212 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. సూర్య 171 పరుగుల మారథాన్ ఇన్నింగ్స్ తర్వాత ఔటైనా.. విహాన్ మల్హోత్రా (69), వేదాంత్ త్రివేది (38), అభిజ్ఞాన్ కుండు (32), కనిష్క్ చౌహాన్ (28) దూకుడుగా ఆడి జట్టుకు భారీ స్కోర్ అందించారు.

# మినీ ఆక్షన్ ముందు మెరుపు సెంచరీ..
# రూ.30 లక్షల టీమిండియా ప్లేయర్‌కు ఫుల్ డిమాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం భారత దేశవాళీ క్రికెట్ లో టీ20 టోర్నీ ముస్తాక్ అలీ ట్రోఫీ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఐపీఎల్ వేలానికి మరో నాలుగు రోజులు సమయం ఉన్న నేపథ్యంలో యువ క్రికెటర్లు సత్తా నిరూపించుకోవడానికి ఇదొక చక్కని అవకాశం. ఈ మెగా లీగ్ మినీ ఆక్షన్ మంగళవారం (డిసెంబర్ 16) అబుదాబిలోని ఎతిహాద్ అరీనాలో జరగనుంది. ఈ వేలానికి ముందు పంజాబ్ వికెట్ కీపర్ సలీల్ అరోరా విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. శుక్రవారం (డిసెంబర్ 12) పూణేలోని డివై పాటిల్ అకాడమీలో జార?ండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 39 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. సెంచరీ తర్వాత ఈ యువ క్రికెటర్ విధ్వంసం ఆగలేదు. ఆ తర్వాత తాను ఎదుర్కొన్న 6 బంతుల్లో 25 పరుగులు చేశాడు. ఓవరాల్ గా 45 బంతుల్లోనే 125 పరుగులు చేసి ఐపీఎల్ వేలానికి ముందు అందరి దృష్టి తనవైపుకు తిప్పుకున్నాడు. అరోరా ఇన్నింగ్స్ లో 9 ఫోర్లతో పాటు ఏకంగా 11 సిక్సర్లు ఉన్నాయి. పంజాబ్ 62 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్నప్పుడు అరోరా బ్యాటింగ్ కు వచ్చాడు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. 200 కష్టమనుకుంటే జట్టుకు 235 పరుగుల భారీ స్కోర్ అందించాడు. అరోరా వికెట్ కీపర్ కావడంతో ఈ 23 ఏళ్ళ కుర్రాడికి ఐపీఎల్ 2026 వేలంలో కోట్లు కొల్లగొట్టడం ఖాయమనే వార్తలు వినిపిస్తున్నాయి. సలీల్ అరోరా సెంచరీ చేసినా తన జట్టు ఓడిపోయింది. హై స్కోరింగ్ థ్రిల్లర్ లో పంజాబ్ పై జార?ండ్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 235 పరుగులు చేసింది. సలీల్ అరోరా 45 బంతుల్లోనే 125 పరుగులు చేసి తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. లక్ష్య ఛేదనలో జార?ండ్ 18.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 237 పరుగులు చేసి గెలిచింది. కుమార్ కుషాగ్ర 42 బంతుల్లోనే 86 పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. ఓపెనర్ ఇషాన్ కిషాన్ 23 బంతుల్లో 47 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు.



మిరుమిట్లు గొలిపే దివా దిశా పటానీ స్పాట్‌లైట్‌ని దొంగిలించింది

# దీపికా పదుకొణే సౌత్ వైపు రానే రాదా?



బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకొణే %-%కల్కి 2898%-% తో టాలీవుడ్ లో లాంచ్ అవ్వడం..అటుపై దర్శక, నిర్మాతలతో తలెత్తిన పని గంటలు..పారితోషికం వివాదం కారణంగా పార్ట్ 2 నుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే. ఈ సినిమా నుంచి దీపకను తొలగించినట్లు నిర్మాణ సంస్థ అధికారింగా ప్రకటించింది. దీంతో ప్రాజెక్ట్ నుంచి ఆమె వెళ్లలేదు తామే తీసేసాం అన్నది అక్కడ హైలైట్ అయింది. మీలాంటి వాళ్లతో మాకు వర్కౌట్ అవ్వదు. ఇండస్ట్రీలో నువ్వు నేర్చుకోవాల్సింది..తెలుసుకోవాల్సింది ఇంకా చాలానే ఉందంటూ చిన్న పాటి క్లాస్ పీకిందా సంస్థ.

**యంగ్ హీరో చిత్రంతోనే చర్చ:**

ప్రతిగా దీపికా పదుకొణే కూడా తాను ఇవ్వాలనుకున్న వివరణ ఇచ్చేసింది. ఇదంతా గతం. మరి అమ్మడు మళ్లీ సౌత్ లో లాంచ్ అవుతుందా? ప్రత్యేకించి టాలీవుడ్ లో రీలాంచ్ అవుతుందా? అన్నదే ఆసక్తికరం. ప్రస్తుతం బాలీవుడ్ లో అమ్మడు కమిట్ అవుతోన్న సినిమాలు చూస్తుంటే? టాలీవుడ్ పై అక్కసుతోనే అక్కడ యంగ్ హీరోలకు ఒకే చెబుతుందా? అన్న చర్చ ఫిలిం సర్కిల్స్ లో జరుగుతోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లాంటి నటుడితో సినిమా వదిలేసి అక్కడ యంగ్ హీరోతో ఓ సినిమాకు కమిట్ అయింది.

**బన్నీతో ముందే కమిట్ మెంట్:**

ఇప్పటికిప్పుడు ఆ సినిమాకు కమిట్ అవ్వడానికి కారణం ఆ హీరోని తక్కువ చేయడమే కారణమా? అన్న సందేహాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఇక్కడే బన్నీ 22వ చిత్రంలో నటిస్తోంది కదా? అన్న సందేహం రావడం సహజమే. అయితే %-%కల్కి 2%-% తో ఎగ్జిట్ అవ్వడానికి ముందే బన్నీ ప్రాజెక్ట్ లో భాగమైంది. అప్పటికే కొన్ని నెలలుగా ఆ చిత్ర దర్శక, నిర్మాతలతో చర్చలు జరుగుతున్నాయి. అడ్వాన్స్ కూడా తీసుకుంది. అగ్రిమెంట్ మీద సంతకాలు కూడా పెట్టింది.

**కన్నడ ఛాన్సులు ఎందుకు వదులకుంటుంది?**

ఇలాంటి తరుణంలో ఆ సినిమా నుంచి తప్పుకుంటే? చిక్కులు తప్పవు. ఈ కారణంగా ఆ ప్రాజెక్ట్ లో భాగమైంది? అన్నది ఓ వెర్షన్ గా వినిపిస్తోంది. తెలుగు లో ఇదే దీపిక చివరి సినిమా అవుతుందని భావిస్తున్నారు. %-%కల్కి 2%-% విషయంలో జరిగిన అవమానం నేపథ్యంలో సౌత్ లో ఆమె సినిమాలు చేసే అవకాశాలు పెద్దగా ఉండక పోవచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. సౌత్ పై అంత ఆసక్తి ఉంటే సొంత పరిశ్రమ కన్నడలో అవకాశాలు ఎందుకు వదులుకుంటుంది? అన్న డౌట్ కూడా రెయిజ్ అవుతోంది. మరి ఈ ప్రచారాలపై దీపిక ఎలా స్పందిస్తుందో చూడా లి. ప్రస్తుతం దీపికా పదుకొణే తన ఆస్థాన హీరో షారుక్ ఖాన్ తో కలిసి %-%కింగ్%-% లో నటిస్తోన్న సంగతి తెలిసిందే.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com